జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | శనివారం 20 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక :156 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

తేదీ : 20 జూన్ 2026, శనివారం / స్థిర వాసరః సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రత్యేకత : ప్రపంచ శరణార్థుల దినోత్సవం / సూర్యోదయం : 5:27 సూర్యాస్తమయం : 6:31, చంద్రోదయం : 10:32 , చంద్రాస్తమయం : 11:14 , పంచాంగం: తిథి : శుద్ధ షష్ఠి రా. 8:56 వరకు, తర్వాత సప్తమి, నక్షత్రం : మఖ మ. 2:52 వరకు, తర్వాత పుబ్బ, యోగం : వజ్రం సా. 6:24 వరకు, తర్వాత సిద్ధి, కరణం: కౌలవ ఉ. 9:37 వరకు, తర్వాత తైతుల రా. 8:56 వరకు, తర్వాత గరజ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాజ్యసభలో పెరుగుతున్న
# బీజేపీ బలం

- మూడింట రెండు వంతుల మెజారిటీ దిశగా ఎన్డీఏ..!
- వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఇప్పుడు రాజ్యసభలోనూ తన బలాన్ని మరింత పెంచుకుంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి
- ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకు అనుకూలంగా రావడంతో, ఆ కూటమి సంఖ్యాబలం గణనీయంగా పెరిగింది
- దీంతో భవిష్యత్తులో కీలక బిల్లులను ఆమోదించుకునే దిశగా బీజేపీ మరింత బలపడుతున్నట్లు కనిపిస్తోంది



## ఏపీలో వంద శాతం సినిమా షూటింగ్ చేస్తే
# భారీ సబ్సిడీ

- త్వరలోనే నూతన ఫిల్మ్ పాలసీ
- ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా మారుస్తాం
- ఈ ఏడాది ఆఖరులో నంది నాటకోత్సవాలు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా మార్చాలన్నదే తమ కర్తవ్యమని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రెండేళ్ల సుపరిపాలనలో పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల పురోగతిపై విజయవాడ బెర్మ్ పార్క్ లో శుక్రవారం ఆయన మీడియాకు వివరాలు - మిగతా3లో



## నీట్ రీ-ఎగ్జామ్‌కు
# లైన్ క్లియర్

- ఆ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- నీట్ రీ ఎగ్జామ్ నిలిపివేయాలని పిటిషన్
- తిరస్కరించిన సుప్రీంకోర్టు
- పిటిషన్లను అత్యవసరంగా విచారించలేమని స్పష్టం

## ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకునేలా
# బ్యాంకర్లు సహకరించాలి




- సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై చర్చ
- వ్యవసాయ రంగం, ఎంఎస్ఎంఈ, స్వయం సహాయ సంఘాలపై సమీక్ష

**అమరావతి**

రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకునేందుకు వీలుగా సహకారం అందించాలని బ్యాంకర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయం ఐదో బ్లాక్‌లో 235వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. - మిగతా3లో



## మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- మేకెదాటు వద్ద కావేరి నదిపై కర్ణాటక నిర్మిస్తున్న ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం
- ఈ ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమన్న సీఎం విజయ్
- ఇటీవల మోదీని కలిసినప్పుడు ఇదే విషయాన్ని ప్రస్తావించిన విజయ్

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో కొత్త ట్విస్ట్

- సిమ్యులేటర్ డేటాతో కొత్త అంశాలను బయటపెట్టిన పైలట్లు!
- ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై పైలట్ల సమాఖ్య సంచలన ఆరోపణలు





# భూసమీకరణ రైతులకు ప్రత్యేక క్యూఆర్ కోడ్


- పారదర్శకంగా కౌలు చెల్లింపు ప్రక్రియ
- రైతులు క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకునే అవకాశం
- ఫోన్ ద్వారా స్కాన్ చేసి వివరాలు
- ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఇంటి నుంచే సమాచారం తెలుసుకునేలా ఏర్పాట్లు

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణానికై భూసమీకరణ కింద భూములు ఇచ్చిన రైతుల సౌకర్యార్థం, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ కీలక సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. రైతులకు అందించే వార్షిక కౌలు చెల్లింపుల స్థితిగతులను పారదర్శకంగా తెలియజేసే ఉద్దేశంతో పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. వార్షిక కౌలు జమ అయిన రైతుల వివరాలతో - మిగతా3లో

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..

- ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం
- కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు
- ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు
- అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటన
- సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి






## పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి

- ప్రధానికి కాక్రోచ్ పార్టీ చీఫ్ లేఖ
- పరీక్షల్లో గందరగోళం కారణంగా విద్యార్థుల బలవన్మరణంపై కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు దీప్కే ఆందోళన
- బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ప్రధాని మోదీకి లేఖ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్?

## రూ. 24 కోట్లతో
# 'అరణ్యారామం'

భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఇక్కడి నుంచే అటవీ శాఖ పరిశోధన, శిక్షణ కార్యకలాపాలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ భవనం అరణ్యారామానికి శుక్రవారం మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. మంగళగిరిలోని ఎయిమ్స్ సమీపంలో, బ్రహ్మానందపురం వద్ద రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ అరణ్యారామం అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించి పరిశోధనలు, శిక్షణా కార్యక్రమాలతోపాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం - మిగతా3లో

# నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్



వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ పరీక్షను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జూన్ 21న జరగబోయే రీ ఎగ్జామ్ యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటీవల పరీక్ష నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవసరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తేల్చిచెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది విద్యార్థులు, నీట్-యూజీ అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. "మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి, తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయి." అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**రీ ఎగ్జామ్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఎవరూ సవాలు చేయలేదు : పిటిషనర్**

అయితే, రీ ఎగ్జామ్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఎవరూ సవాలు చేయలేదని, అభ్యర్థులకు తగినంత సన్నద్ధత సమయం ఇవ్వకుండా రీ ఎగ్జామ్ తేదీని ఏకపక్షంగా, అసమంజసంగా నిర్ణయించారని మాత్రమే పిటిషన్?లో పేర్కొన్నారని న్యాయవాది తెలిపారు. "రీ ఎగ్జామ్?కు? సంబంధించిన వాతావరణం, ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు, లీక్ అయినట్లు చెబుతున్న ప్రశ్నపత్రాలు, సోషల్ మీడియాలో వదంతులు, విస్తృతమైన తప్పుడు సమాచారం వంటి వాటితో నిండిపోయింది. దీనివల్ల అధికారులు పదేపదే స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరీక్షా ప్రక్రియ రద్దు, తదనంతర వివాదాల కారణంగా చీజుజు అభ్యర్థులు తీవ్ర మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న వార్తలు కూడా వచ్చాయని బహిరంగ నివేదికలు వెల్లడించాయి." అని పిటిషన్ పేర్కొంది. బాధిత అభ్యర్థులందరికీ పరీక్షకు సిద్ధమయ్యేందుకు తగినంత సమయం కల్పించిన తర్వాతే నిర్వహించాలని కోరారు. పరీక్షను వాయిదా వేసి కొత్త తేదీని ఖరారు చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

**జూన్ 21న రీ-ఎగ్జామ్**

దేశవ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహించారు. అయితే ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఎన్‌టీఏ ఆ పరీక్షను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే రీ-ఎగ్జామ్?ను జూన్ 21న నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షకు సిద్ధమవుతున్న లక్షలాది మంది విద్యార్థులు చివరి దశలో వదంతులను పట్టించుకోకుండా, తమ సన్నద్ధతపై విశ్వాసం ఉంచి పరీక్షకు హాజరుకావాలని ఎన్‌టీఏ మరోసారి చెప్పింది.

# పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి

దేశంలో పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, పేపర్ లీక్?ల వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయి, ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే పునరుద్ఘాటించారు. ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేస్తే, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని లోపాలను అంగీకరిస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని చెప్పారు.
పరీక్షల అనిశ్చితి భరించలేక గత కొన్ని వారాల్లోనే దేశంలో 11 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని, అందులో 5 మరణాలు గడచిన 48 గంటల్లోనే జరిగాయని మోదీకి రాసిన లేఖలో అభిజీత్? పేర్కొన్నారు. అయితే, మంత్రి ధర్మేంద్రను తొలగించడం ప్రభుత్వ బలహీనతను కాకుండా జవాబుదారీతనం పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. మరోవైపు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు తీసుకురావాలని తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని దీప్కే పేర్కొన్నారు.

**జూన్ 20న జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన**




ఇదిలా ఉండగా, జూన్ 20న కాక్రోచ్ జనతాపార్టీ రెండోసారి తన నిరసన ప్రదర్శనను చేపట్టనుంది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తన నిరసనలను కొనసాగించనుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చింది. అంతకుముందు, జూన్ 6న చేపట్టిన నిరసన కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, మొదటి నిరసనకు మంచి స్పందన రావడంతో, ప్రస్తుతం ఉద్యమాన్ని దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించాలని సీజేపీ యోచిస్తోంది.

**నిరసన ప్రదర్శనలో దీప్కేపై దాడి**

ఇదిలా ఉండగా, కొద్దిరోజుల క్రితం అభిజీత్ దీప్కేపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. జైపుర్‌లో నిరసన కార్యక్రమంలో అతడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతడి వద్దకు దూసుకువచ్చారు. దీప్కే మద్దతుదారులు ఆయనను తమ భుజాలపైకి ఎత్తుకున్న సమయంలో, గుంపులో ఉన్న కొందరు అభిజీత్ చెంపపై కొడుతూ, దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడే ఉన్న సీజేపీ కార్యకర్తలు వెంటనే స్పందించి, దీప్కేను కొట్టిన వ్యక్తులపై మూకుమ్మడి దాడి చేశారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఆ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో ఫుల్? వైరలయ్యాయి. అయితే, ఈ విషయంపై అభిజీత్ స్పందిస్తూ, భౌతిక దాడులు పిరికితనానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురవ్వద్దని యువతకు సూచించారు. మరోవైపు, జైపుర్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం వద్ద సీజేపీ నిరసన చేపట్టిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే, అభిజీత్‌పై దాడి చేసిన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో కొత్త ట్విస్ట్

గత ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ 171 ప్రమాదంపై కొత్త వివాదం రాజుకుంది. ఈ దుర్ఘటన పైలట్ ఆత్మహత్య వల్లే జరిగిందన్న అధికారిక వాదనను ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) తీవ్రంగా సవాల్ చేసింది. ఇది ఆత్మహత్య కాదని, విమానంలో తలెత్తిన భారీ విద్యుత్ వైఫల్యం వల్లే ప్రమాదం జరిగిందని, అందుకు తమ వద్ద తిరుగులేని సాంకేతిక ఆధారాలున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎఫ్ఐపీ అధ్యక్షుడు కెప్టెన్ సి.ఎస్. రంధావా మీడియా సమావేశంలో సంచలన విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థల మధ్యంతర నివేదిక ప్రకారం... ఓ పైలట్ ఉద్దేశపూర్వకంగా ఇంధన సరఫరాను నిలిపివేయడంతో విమానం కూలిపోయిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరా నిలిచిన కేవలం 4 సెకన్లలోనే విమానంలోని అత్యవసర విద్యుత్ వ్యవస్థ అయిన 'రామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్ఏటీ) యాక్టివేట్ అయిందని నివేదిక తెలిపింది. అయితే, ఈ వాదనను ఎఫ్ఐపీ పూర్తిగా తోసిపుచ్చింది. ప్రమాద సమయంలోని బరువు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తాము నిర్వహించిన సిమ్యులేటర్ పరీక్షల్లో భిన్నమైన ఫలితాలు వచ్చాయని రంధావా తెలిపారు. "మా సిమ్యులేటర్ పరీక్షల ప్రకారం పైలట్లు ఇంధన సరఫరాను మాన్యువల్‌గా నిలిపివేస్తే, బ్యాకప్ టర్బైన్ పనిచేయడానికి కనీసం 18 సెకన్ల సమయం పడుతుంది. కానీ, అధికారిక నివేదికలో చెప్పినట్లు కేవలం 4 సెకన్లలోనే అది యాక్టివేట్ కావడం భౌతికంగా, సాంకేతికంగా అసాధ్యం" అని ఆయన వివరించారు. విమానంలో ఒక్కసారిగా భారీ విద్యుత్ వైఫల్యం సంభవించడం వల్లే బ్యాకప్ టర్బైన్ అంత వేగంగా పనిచేయడం మొదలుపెట్టిందని, ఆ తర్వాతే ఇంజిన్ స్విచ్‌లు ట్రిప్ అయ్యాయని ఎఫ్ఐపీ వాదిస్తోంది. ఈ వాదనకు బలం చేకూరుస్తూ మరిన్ని ఆధారాలను ఎఫ్ఐపీ తెరపైకి తీసుకువచ్చింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడు, విమానం కిందకు పడిపోవడానికి ముందు క్యాబిన్‌లోని లైట్లు మిణుకుమిణుకుమన్నాయని చెప్పిన విషయాన్ని గుర్తుచేసింది. ఇది విద్యుత్ వైఫల్యం వాదనకు సరిగ్గా సరిపోతుందని పేర్కొంది. అంతేకాకుండా ప్రమాదానికి గురైన విమానంలో గతంలోనూ పలుమార్లు విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు రికార్డులు



ఉన్నాయని సమాఖ్య తెలిపింది. దర్యాప్తు తీరుపై కూడా ఎఫ్ఐపీ తీవ్ర ఆరోపణలు చేసింది. భారత్‌లో అత్యుత్తమ బోయింగ్ 787 నిపుణుడిగా పేరున్న కెప్టెన్ ఆర్.ఎస్. సంధును ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు పరీక్షల నుంచి తప్పించారని రంధావా ఆరోపించారు. "ఆయనకున్న పరిజ్ఞానంతో 'పైలట్ సూసైడ్' థియరీ తప్పని తేలిపోతుంది. అందుకే ఆయన్ను పక్కనపెట్టారు. చనిపోయిన పైలట్లు తమను తాము సమర్థించుకోలేరు కాబట్టి, వారిపై నిందలు వేయడం సులభం. కానీ, విమానంలోని యాంత్రిక లేదా సాఫ్ట్‌వేర్ లోపాన్ని అంగీకరించడం ఇష్టం లేకే ఈ కుట్ర చేస్తున్నారు" అని రంధావా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ సిమ్యులేటర్ డేటాను, పరిశోధన ఫలితాలను బోయింగ్ సంస్థకు, ప్రభుత్వ ఏవియేషన్ అధికారులకు సమర్పించినట్లు ఎఫ్ఐపీ ధ్రువీకరించింది. టర్బైన్ యాక్టివేషన్ సమయంపై ఉన్న సాంకేతిక వైరుధ్యాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపే వరకు ప్రమాద తుది నివేదిక ప్రచురణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. పారదర్శక దర్యాప్తు కోసం కెప్టెన్ సంధును వెంటనే విచారణ బృందంలో తిరిగి చేర్చుకోవాలని కోరింది. ఎఫ్ఐపీ చేసిన ఈ ఆరోపణలతో విమాన ప్రమాద దర్యాప్తు మరోసారి కీలక మలుపు తీసుకుంది.

## రాజ్యసభలో పెరుగుతున్న బీజేపీ బలం..

కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఇప్పుడు రాజ్యసభలోనూ తన బలాన్ని మరింత పెంచుకుంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకు అనుకూలంగా రావడంతో, ఆ కూటమి సంఖ్యాబలం గణనీయంగా పెరిగింది. దీంతో భవిష్యత్తులో కీలక బిల్లులను ఆమోదించుకునే దిశగా బీజేపీ మరింత బలపడుతున్నట్లు కనిపిస్తోంది. జూన్ 18 వరకు దేశంలోని 10 రాష్ట్రాల్లో 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో ఎక్కువ స్థానాలు ఎన్డీఏ ఖాతాలోకి వెళ్లాయి. తొలుత ఏకగ్రీవంగా ఎన్నికైన 24 మంది సభ్యుల్లో 19 మంది ఎన్డీఏ కూటమికి చెందినవారు కాగా, జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికలో పరిమల్ నత్వానీ విజయం సాధించడంతో ఆ సంఖ్య 20కి చేరింది. ప్రస్తుతం రాజ్యసభలో ఎన్డీఏ కూటమి మొత్తం బలం 152 స్థానాలకు చేరినట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా రాజ్యాంగ సవరణలకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీకి ఎన్డీఏ కేవలం 11 సీట్ల దూరంలో ఉండటం విశేషం. దీంతో భవిష్యత్తులో రాజ్యాంగ సవరణలకు సంబంధించిన కీలక బిల్లులను సులభంగా ఆమోదించే అవకాశం ఏర్పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు కూడా ఎన్డీఏకు కలిసి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంతో ఆ స్థానాలపై చర్చ మొదలైంది. భవిష్యత్తులో మరికొంతమంది ఎంపీలు కూడా పార్టీని వీడే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అలాంటి పరిస్థితి ఏర్పడితే, ఆ ఖాళీ స్థానాలను బీజేపీ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో బిజూ జనతా దళ్ (బీజేడీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) వంటి పార్టీలు అధికారికంగా ఏ కూటమిలోనూ లేకపోయినా, పలు కీలక సందర్భాల్లో ఎన్డీఏకు మద్దతు ఇస్తూ వచ్చాయి. బీజేడీకి ఐదుగురు, వైఎస్సార్‌సీపీకి ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండటం కూడా ఎన్డీఏకు అదనపు బలంగా మారే అవకాశం ఉంది.
ఇక కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష భారత కూటమి బలం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి మిత్రపక్షాలు దూరం కావడంతో ఆ కూటమి సంఖ్య 64 మంది సభ్యుల వద్దే నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో రాజ్యసభలో ఎన్డీఏ ఆధిపత్యం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాలు దేశ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..



అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

## మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



కావేరీ నదీ జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వివాదం.. 'మేకెదాటు డ్యామ్' ప్రతిపాదనతో మరోసారి తీవ్రరూపం దాల్చింది. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద కొత్త డ్యామ్ నిర్మాణానికి జరుపుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ ఉదయం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఒక కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అధికార పక్షంతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఇతర రాజకీయ పక్షాలు పూర్తి మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మేకెదాటు ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రైబ్యునల్ ఇచ్చిన తుది అవార్డుతో పాటు, ఈ విషయమై గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ డ్యామ్ నిర్మాణం గనుక చేపడితే దిగువన ఉన్న తమిళనాడులోని కావేరి డెల్టా పరివాహక ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, వారి జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పర్యావరణ, సాంకేతిక అనుమతులు మంజూరు చేయకూడదని తీర్మానం ద్వారా డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ తీర్మానానికి ముందే, గత నెలలో విజయ్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని తక్షణమే అడ్డుకోవాలని కోరుతూ ఆయనకు ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. కావేరి నదీ జలాల నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న ఇతర బేసిన్ రాష్ట్రాల (తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి) రాతపూర్వక అనుమతి, ఆమోదం లేకుండా కర్ణాటక ఏకపక్షంగా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీల్లేదని విజయ్ ప్రధానికి వివరించారు. ఈ విషయమై కర్ణాటకకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరుల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రధాని మోదీని అభ్యర్థించారు. తమిళనాడు సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంతో ఇప్పుడు బంతి కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లింది.

# అట్లూరు సిద్ధవటం మధ్య బ్రిడ్జి నిర్మించాలి



**గోపవరం జూన్ 19 ప్రజా జ్యోతి న్యూస్** అట్లూరు సిద్ధవటం అటవీ ప్రాంతంలో శ్రీశైలం మాలకొండల మాదిరి రోడ్డుకు ఇరువైపులా ఎత్తుగా ఫెన్సింగ్ నిర్మించాలని అలాగే, 20 కి పైగా గ్రామాల ప్రజల రవాణాకు సమస్యగా మారిన వేములూరు బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, అడవిలో సీసీ కెమెరాల ఏర్పాటు మరియు కలివికోడి ముసుగులో జరిగిన అక్రమాలు అవినీతి పై మరియు మండల పరిధిలో జరిగిన వేలాది ఎకరాల భూ ఆక్రమణలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు అట్లూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో పై సమస్యలపై ఆర్డిఓ ను కలిసి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అట్లూరు సిద్ధవటం అడవి చెక్ పోస్ట్ కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదా కేవలం రెండు కోట్ల నిధులు విడుదల చేస్తే శ్రీశైలం, మాలకొండ అడవుల్లో నిర్మించిన విధంగా ఎత్తైన ఫెన్సింగ్ నిర్మించవచ్చని దీనిపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదు అని ప్రశ్నించారు. అడవిలో సీసీ కెమెరాల ఏర్పాటులో, కలివికోడి ముసుగులో 2008లో డిటి ఆంజనయ్య హయాంలో లక్షలాది రూపాయల నిధులు దారి మళ్ళాయని దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నల్లాయపల్లి, కమలకూరు రెవిన్యూ పరిధిలో కొంతమంది దొంగ పట్టాలు సృష్టించి 400 ఎకరాల పైబడి ప్రభుత్వ భూములను ఆక్రమించి పండ్ల తోటలు జామాయిల్ తోటలు వేశారని ఈ ఆక్రమణలు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరిగాయని ఆరోపణలు ప్రజల్లోఉన్నాయనిఇవిఉన్నతాధికారుల కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అట్లూరు మండలంలో వేరాది ఎకరాల భూములు ఇతర జిల్లాల వారి చేతుల్లో ఉన్నాయని స్థానికులు వందలాదిమంది అర్హులుగా ఉన్నప్పటికీ స్థానికులను పక్కనపెట్టి అధికారం ఆర్థిక అంగ బలం ఉన్న స్థానికేతరులకు భూములు కట్టబెడుతున్నారని వారు ఆరోపించారు. 2008 నుండి 2025 వరకు జరిగిన భూ ఆక్రమణలపై మరియు కలివికోడి ముసుగులో జరిగిన అక్రమాలు అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి అందుకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వర్షాకాలం వస్తే 20 కి పైగా గ్రామాల ప్రజల రవాణాకు సమస్యగా మారుతూ ప్రజల కంటతడి పెట్టిస్తున్న వేములూరు బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని లేని పక్షంలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య నియోజకవర్గ కమిటీ సభ్యులు విజయరావు .కే బాబు గంటా మహబూబ్ బాషా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు శిఖామణి విప్లవ యువజన సంఘం నాయకులు ఈశ్వర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి మహేష్



**కంబదూరు జూన్ 19:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**దకంబదూరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి (ఏవో) మహేష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మన గ్రోమోర్, జై కిసాన్ ఎరువుల విక్రయ కేంద్రాలను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, అధిక ధరలకు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేకంగా డీఏపీ, యూరియా వంటి ఎరువులను నిర్ణీత ధరలకు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు. ఎరువుల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఏపీఏఐఎంఎస్ పోర్టల్ ద్వారా నమోదుచేసి విక్రయాలు నిర్వహించడంతో పాటు ఐఎఫ్ఎంఎస్ లో కూడా అన్ని వివరాలను నమోదు చేయాలని డీలర్లకు ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణి తగదన్నారు. రైతులు వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, అలాంటి రైతన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. "దేశానికి రైతే వెన్నెముక. రైతుల సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది. రైతుల పట్ల సేవాభావంతో వ్యవహరించి వారికి అవసరమైన సహకారం అందించాలి" అని ఏవో మహేష్ పేర్కొన్నారు.

# ఆలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్



**గోపవరం జూన్ 19 ప్రజా జ్యోతి న్యూస్.,.....**అట్లూరు మండలంలోని పలు ఆలయాలను కడప దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొండూరు, కుంభగిరి, వేమలూరు, ముత్తుకూరు గ్రామాలలో ఉన్న ఆలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాలలో జరుగుతున్న పూజా కార్యక్రమాలు ధూపదీప నైవేద్య పథకం అమలు తీరును పరిశీలించారు మొదటగా కొండూరుగ్రామంలోనివేణుగోపాలస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా కనిపించడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ ఆలయంలో ధూపదీప నైవేద్య పథకం కింద పూజారిగా ఎం. సురేష్ శర్మ విధులు నిర్వహిస్తున్నాడని గ్రామస్తులకు తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులను పిలిపించి ఈ వేణుగోపాలస్వామి ఆలయం చాలా బాగుందని ఆలయంలో ప్రతినిత్యం కూడా పూజా కార్యక్రమాలు జరిగే విధంగా గ్రామస్తులు కూడా సహకరించాలని కోరారు. వేణుగోపాల స్వామి గుడిలో ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పూజారి ఆలయంలో ఉండి ప్రతిరోజు పూజలునిర్వహిస్థాడని గ్రామస్తులకు తెలిపారు ఈ పథకం కింద పూజారి వేతనం నైవేద్య ఖర్చులతో కలిపి నెలకు రూ.10 వేల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం సహాయ కమిషనర్ ఆలయ పరిసరాలను పరిశీలించారు. దేవాలయం చుట్టూరా పరిసరాలు అపరిశుభ్రంగా కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై ఆలయంలో నిత్య పూజలు నిరంతరాయంగా జరిగేలా సహకరించాలని కోరారు. దేవాలయం ముందు తప్పనిసరిగా సమాచార బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు ఆ బోర్డులో దేవస్థానం పేరు, దర్శన వేళలు, పూజారి పేరు, సెల్‌ఫోన్ నంబర్ తదితర వివరాలను పొందుపరచాలని ఆదేశించారు. మండలంలో ధూపదీప నైవేద్య పథకం కింద వేతనం పొందుతున్న పూజారులు అన్ని దేవాలయాల్లో వారం రోజుల్లోగా దేవాదాయ శాఖ బోర్డులు ఏర్పాటు చేయాలని పూజారులకు సూచించారు ఈ సందర్భంగా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించడం దేవాలయ వ్యవస్థను బలోపేతం చేయడమే ధూపదీప నైవేద్య పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం కింద అందిస్తున్న సహాయాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచిందన్నారు. జిల్లాలో సుమారు 750 దేవాలయాల్లో ఈ పథకం అమలులో ఉందని వెల్లడించారు అలాగే టీటీడీ నిధులతో అమలు చేస్తున్న శ్రీవాణి ట్రస్ట్ పథకం గురించి గ్రామస్తులకు వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీలు వంటి వెనుకబడిన ప్రాంతాల్లో హిందూ మతాభివృద్ధి కోసం కొత్త దేవాలయాలు, భజన మండపాల నిర్మాణానికి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాలలో నూతన దేవాలయాల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే దేవాలయానికి 10 సెంట్ల స్థలం ఉందని తహసీల్దార్ ధృవీకరిస్తే రూ.20 లక్షలు, 8 సెంట్లు ఉంటే రూ.15 లక్షలు, 5 సెంట్లు ఉంటే రూ.10 లక్షల వరకు మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో రూ.5 లక్షలుగా ఉన్న ఈ సహాయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భారీగా నిధులు పెంచిందని తెలిపారు.అనంతరం వేమలూరు గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న మాతమ్మ దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ గ్రామస్తులతో సమావేశమై ఆలయ అభివృద్ధి అవసరాలపై చర్చించారు. గ్రామంలో సుమారు 55 ఎస్సీ కుటుంబాలు నివసిస్తూ హిందూ సంప్రదాయాలను ఆచరిస్తున్నందున మాతమ్మ ఆలయ అభివృద్ధి అత్యవసరమని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.గ్రామస్తుల అభ్యర్థనపై స్పందించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి శ్రీవాణి ట్రస్ట్ పథకం కింద నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఘనంగా జరిగే మాతమ్మ ఉత్సవాల గురించి తెలుసుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్తుల మధ్య కూర్చుని వారి సమస్యలను తెలుసుకుని ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కడప దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ, దేవాలయాల తనిఖీ అధికారి జనార్ధన్, రికార్డ్ అసిస్టెంట్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకునేలా బ్యాంకర్లు సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్ఓపీ ని రూపొందించాలని సూచించారు.

**రుణ ప్రణాళిక**

వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లు ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60 లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2 లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693 కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని రుణ ప్రణాళికలో ఖరారు చేశారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70 వేల కోట్లు, గృహ నిర్మాణానికి రూ.11,500 కోట్లు, విద్యా రుణాలకు రూ.2,500 కోట్లు కేటాయిస్తున్నట్లు రుణ ప్రణాళికలో వెల్లడించాయి.

**ఏపీలో 137 శాతం మేర రుణ వితరణ**

2025-26లో వ్యవసాయ రంగానికి రూ. 3 లక్షల 86 వేల 249 కోట్ల రుణం ఇచ్చినట్లు బ్యాంకర్లు వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. లక్షా 17 వేల 357 కోట్లు, ప్రాధాన్యతా రంగానికి రూ. 5 లక్షల 19 వేల 693 కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో రుణ వితరణ 137 శాతం మేర ఉన్నట్టు బ్యాంకర్లు సీఎం చంద్రబాబుకు వివరించారు.

## భూసమీకరణ రైతులకు ప్రత్యేక క్యూఆర్ కోడ్

-మొదటిపేజీ తరువాయి

పాటు, ఇంకా కౌలు జమ కాని వారి వివరాలు, చెల్లింపులు నిలిచిపోవడానికి గల కారణాలను కూడా ఇందులో వెల్లడించారు. నేరుగా బ్యాంకుకే: ఎన్‌పీసీఐ వ్యవస్థలో ఇనాక్టివ్‌గా ఉన్న బ్యాంకు ఖాతాలను కలిగిన రైతుల జాబితాను సైతం అందుబాటులో ఉంచారు. రాజధాని రైతులకు కౌలు చెల్లింపులు నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్న నేపథ్యంలో, ఎన్?పీసీఐ లింకేజీ సక్రమంగా లేకపోవడం లేదా బ్యాంకు ఖాతాలు ఇనాక్టివ్‌గా ఉండటం వంటి కారణాల వల్ల కొందరి ఖాతాలకు డబ్బు జమ కావడం లేదు. అలాంటి రైతులు తమ ఖాతా ఉన్న బ్యాంకును సంప్రదించి ఖాతాలను యాక్టివ్ చేసుకోవాలని ఏపీసీఆర్?డీఏ తరపున సూచించారు. రైతులు తమ వార్షిక కౌలు చెల్లింపు స్థితిని సులభంగా తెలుసుకునేందుకు ఏపీసీఆర్డీఏ నుంచి క్యూఆర్? కోడ్‌ను విడుదల చేశారు.

ఆ ఖాతాలను యాక్టివేట్ చేసుకోవాలి: ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే సంబంధిత వెబ్‌పేజీలో రాజధాని రైతులు తమ వివరాలను చెక్ చేసుకోవచ్చని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. దీంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే కౌలు లబ్ధి సమాచారం తెలుసుకునే సౌకర్యం కల్పించారు. కౌలు లబ్ధి పొందని రైతులు తమ పేర్లు, ఖాతా వివరాలు ఏ కారణం చేత కౌలు జమ కాలేదోనన్న అంశాలను సైతం చెక్ చేసుకోవచ్చునని అధికారులు తెలుపుతున్నారు. ఆధార్ ఇనాక్టివ్‌గా ఉన్న బ్యాంక్ ఖాతాలలో కౌలు నగదు జమ చేయడం సాధ్యపడదు కనుక ఆధార్ ఇనాక్టివ్‌గా ఉన్న బ్యాంకు ఖాతాలు కలిగిన రైతులు వెంటనే ఆ ఖాతాలను యాక్టివేట్ చేసుకోవాలని సూచించారు.

## రూ. 24 కోట్లతో 'అరణ్యారామం'

-మొదటిపేజీ తరువాయి

చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ ఒకే వేదిక నుంచి సమన్వయం చేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ గా సేవలు అందించనుంది. రాష్ట్ర అటవీ పరిశోధన, శిక్షణ కార్యక్రమాలకు అరణ్యారామం వేదిక కానుంది. కార్యకలాపాలకు కమాండ్ సెంటర్‌గా, ఆంధ్రప్రదేశ్ గ్రేట్ గ్రీన్ వాల్ కార్యక్రమానికి పర్యవేక్షణ కేంద్రంగా, పులుల సంరక్షణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ, జీవావరణ పునరుద్ధరణ, వాతావరణ స్థిరత్వం, ఎకో--టూరిజం అభివద్ధి, డిజిటల్ పర్యావరణ పరిపాలన తదితర విభాగాలకు సమన్వయ కేంద్రంగా సేవలు అందించనుంది. అధునాతన సాంకేతికత సాయంతో ప్రకతి పరిరక్షణ ధ్యేయంగా అరణ్యారామంలో శాస్త్రీయ పరిశోధనలు జరపనున్నారు. క్షేత్ర స్థాయిలో అమలు చేసే కార్యకలాపాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే పరిపాలనా కేంద్రంగా నిలవనుంది. శంకుస్థాపన అనంతరం అరణ్యారామం భవన నమూనా, నిర్మిస్తున్న ప్రదేశానికి సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, అటవీ శాఖ పీసీసీఎఫ్ పి వి చలపతి రావు, రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి కష్ణయ్య, బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ మెంబర్ సెక్రటరీ కె శరత్ కుమార్, అటవీశాఖ ఐటీ సలహాదారు పి.నాగబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు రేవతి, రాహుల్ పాండే, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎస్పీ వకుళ్ జిందాల్, ఇతర అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో వంద శాతం సినిమా షూటింగ్ చేస్తే భారీ సబ్సిడీ


-మొదటిపేజీ తరువాయి




వెల్లడించారు. దేశీయ పర్యాటకంలో 17 శాతం వృద్ధి.. 13వ స్థానానికి చేరిన ఆంధ్రప్రదేశ్. సాంస్కతిక రంగానికి పూర్వవైభవం -- 'ఆరెంజ్ ఎకానమీ'తో ఏపీ బ్రాండింగ్. ప్రతి జిల్లాకు ఒక మ్యూజిక్ కాలేజ్.. కళాకారుల పెన్షన్ల పునరుద్ధరణకు చర్యలు. చలనచిత్ర రంగానికి ఊతం -- గతంలో ప్రకటించిన వాటితో పాటు 2025 నుండి మళ్లీ 'నంది అవార్డులు' ప్రదానం. ఈ ఏడాది నవంబర్ -- డిసెంబర్‌లలో నంది నాటకోత్సవాలు. 2027లో గోదావరి, 2028లో కృష్ణా పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 2024--29 విడుదల నుంచి 117 ప్రముఖ సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకొని దాదాపు రూ.20,000 కోట్ల భారీ పెట్టుబడుల ఆకర్షణ వరకు, జాతీయ స్థాయి అవార్డుల నుంచి ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో అమలైతే 1,22,637 మందికి ప్రత్యక్ష,పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 4,390 హోటల్ గదులకు అదనంగా మరో 9,042 గదులు అందుబాటులోకి వచ్చేలా 50 కొత్త హోటళ్లకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. అందులో భాగంగా నిర్మాణ దశలో ఉన్న 42 హోటళ్ల ద్వారా 48,168 ఉద్యోగాలు లభిస్తాయన్నారు. పీపీపీ విధానంలో పర్యాటకాభివద్ధి చేస్తున్నామని, అధికారుల సమిష్టి కషితో ఐదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 50 వేల గదులు ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆల్ ఇండియా టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ స్థాయి సమావేశాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 11, 12 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్నారని, ఇప్పటికే వారితో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్రంలో ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్న మంత్రి దుర్గేష్ 100 శాతం ఏపీలో షూటింగ్ లు జరుపుకునే చిత్రాలను గుర్తించి సంవత్సరానికి 15 చిత్రాలకు 10 లక్షల చొప్పున నగదు సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, టూరిజం ఇంచార్జ్ ఎండీ పద్మావతి, ఈడీ శేషగిరి రావు, శిల్పారామం సీఈవో స్వామినాయుడు, సాంస్కతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లిఖార్జున రావు, ఎఫ్ డీసీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల కోసం నిరంతరం కృషి చేస్తా

**సౌత్ జోనల్ లియాపి 1964 ప్రెసిడెంట్ జంపాల కృష్ణారెడ్డి**






**ప్రజా జ్యోతి, చెన్నూరు, జూన్ 19** హైదరాబాదులో శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ, కర్ణాటక 1964 డిఆర్పి ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లియాపి సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షులుగా జంపాల, కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏజెంట్లను ఉద్దేశించి జంపాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏజెంట్ సమైక్యత కోసం అలుపెరుగని నిరంతరం పోరాటం చేస్తానని. అలాగే భీమా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా తమ పోరాటాలే ముఖ్యమని ఏజెంట్ సమైక్య కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన అన్నారు. ఏజెంట్లకు కావలసిన, రావలసిన ప్రయోజనాలను కాపాడు కుంటూ ముందుకు వెళ్దామని అన్నారు. అలాగే ఏజెంట్ సమస్యల కోసం బ్రాంచ్లో పర్యటించి లెజెండ్ సమస్యల కోసం అధికారులతో చర్చించడం జరుగుతుందని అన్నారు పదవులు ఉన్నా లేకున్నా ఏజెంట్ సమైక్య కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఆయన తెలిపారు. ఏదైనా సమస్యలతో నిరంతరం పోరాటం చేస్తానని భీమా రంగంలో ఎన్నో మార్పులు వచ్చిన సమిష్టిగా ఏజెంట్ న్యాయంతో ఏజెంట్ల న్యాయం కోసం లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 1964 ఎప్పటికీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఏజెంట్లకు రావాల్సిన గ్రూప్ ఇన్సూరెన్స్, కానీ మెడికల్ ఏం గాని సింగల్ గా ఉన్న రెడి క్లైమ్ తో భార్యను చేర్చడం అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 15 లక్షల వరకు పెంచడం బీమా మార్పులను హనుమను ఏజెంట్ను అభివృద్ధి కోసం 1964 నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. రానున్న కాలంలో మార్పులకు అనుగుణంగా సిద్ధంగా ఉండాలని ఏజెంట్ మిత్రులకు తెలియజేశారు. 1964 లియాపి లేకుంటే ఏజెంట్ లో పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించ వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఒక మంచి నన్ను ?

## నూతన వదూవరులను ఆశీర్వదించిన కాటసాని జయమ్మ



**బనగానపల్లె :జూన్=19ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం అప్పలాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు చంద్ర శేషి రెడ్డి గారి కుమార్తె వివాహ ముహూర్త కార్యక్రమానికి హాజరై నూతన వధువును ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి సతీమణి కాటసాని జయమ్మ

## నంద్యాల : శ్రీశైలం జలాశయానికి స్వల్పంగా వరద నీరు



**నంద్యాల (శ్రీశైలం ) ప్రజాజ్యోతి :జూన్=19** ఇన్ ఫ్లో : 2,248 క్యూసెక్కులు ఔట్ ఫ్లో : నిల్ పూర్తి స్థాయి నీటి మట్టం : 885 అడుగులు ప్రస్తుతం : 821.90 అడుగులు పూర్తి స్థాయి నీటి నిల్వ : 215:8070 టీఎంసీలు ప్రస్తుత నీటి నిల్వ : 42.2130 కుడి,ఎడమ విద్యుత్ కేంద్రాలలో ప్రారంభం కానీ విద్యుత్ ఉత్పత్తి

## మల్కాం గ్రామంలో హరిత ఇగ్నైట్ కార్యక్రమం

- విద్యార్థులకు పుస్తకాలు , భగవద్గీత పంపిణీ
- విద్యతో పాటు విలువల బోధనకు హరిత టీం ప్రత్యేక చొరవ
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు మండలం మలకాం గ్రామంలో ఎం.పి.యూ.పి పాఠశాలలో హరిత ఇగ్నైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పిల్లలందరికీ విద్యా సంవత్సరానికి అవసరమైన నోట్ బుక్స్ ఇతర స్టేషనరీ తో పాటు విద్యార్థులలో మానసిక ,వ్యక్తిత్వ వికాసాన్ని ,నైతిక విలువలు పెంపొందించడానికి భగవద్గీత గ్రంథాలను అందజేశారు. ఇదే పాఠశాలలో వేసవి శిక్షణగా శిబిరాన్ని దిగ్విజయంగా నడిపించడానికి కృషి చేసిన ప్రధాన ఉపాధ్యాయులు జి శ్రీనివాస రావు , ఉపాధ్యాయులు జి మధుబాబు గ్రామ పెద్దల సమక్షంలో ,మల్కాం హరిత టీం ఆధ్వర్యంలో సర్పంచ్ జాడ శ్రీనివాస రావు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని జాడ శ్రీనివాస రావు కొనియాడారు. విద్యార్థులలో జ్ఞానంతో పాటు మంచి విలువలతో పెంపొందించే కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

## సర్ పై అప్రమత్తంగా ఉండండి

**యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి**



**గుంతకల్లు జూన్ 19 (ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా సమగ్ర పరిశీలన (సర్) విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గ యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గ యువ నేత సీబీ.మంజునాథ్ రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్సీపీ బిఎల్ఎ ల పరిశీలకుల సమావేశం గుంతకల్లు పట్టణంలోని వైవీఆర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించ బడింది. ఈ సమావేశంలో గుంతకల్లు పట్టణం మరియు మండలానికి చెందిన బిఎల్ఏ పరిశీలకులు పాల్గొని,ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్)కు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి బూత్ పరిధిలో పార్టీ బలోపే తం, ఓటరు నమోదు, తొలగింపులు, మార్పులు- చేర్పులు మరియు అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చే విధంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. అలాగే పార్టీ నాయకత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు బిఎల్ఎ లు సమన్వయంతో పనిచేసి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవం తం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. నియోజక వర్గ వ్యాప్తంగా పార్టీ బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అంద రూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైస్సార్సీపీ గుంతకల్లు పట్టణ మరియు మండల బిఎల్ఎ పరిశీలకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై వెనకడుగు వేసేదే లేదు.. రంపచోడవరం నేతలతో వైఎస్ జగన్ స్పష్టం!

**మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో ముగిసిన విస్తృత స్థాయి భేటీ..**

**అధినేతకు క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించిన కురినాల వెంకటేశ్వర్లు**



**ఎటపాక, జూన్ 18 (ప్రజాజ్యోతి):**రంపచోడవరం నియోజక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ సమావేశానికి నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, ప్రస్తుత నియోజకవర్గ బాధ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి) ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటు న్న ఇబ్బందులు, స్థానిక సమస్యలను అధినేత దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ శ్రేణులకు మరింత అండగా నిలవాల్సిన అవసరాన్ని వివరించారు. నాయకులు ప్రస్తావించిన అంశాలపై స్పందించిన జగన్‌మోహన్‌రెడ్డి, రంపచోడవరం నియోజక వర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల్లో నిరంతరం ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. “పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి” అని జగన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు మీ ఫోన్‌లోనే ఎరువుల బుకింగ్ .. ఇక లైన్లలో నిలబడే పని లేదు..

**జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ జిల్లా జూన్ 19 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ఎరువులు పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ‘నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్’ యాప్ వినియోగంపై జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్తిపాడు మండలం ఏలూరు రైతు సేవా కేంద్రాన్ని జేసి అపూర్వ భరత్ రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో సమావేశమై ఎరువులు కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్’యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మీ ఫోన్‌లోనే ఒక్క క్లిక్‌తో ఎరువులు పొందే సరికొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రైతు సోదరులు ఎవరో ఇకనుంచి ఎరువుల కోసం లైన్లలో నిలబడే పని లేదని ఆయన వివరించారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇకపై ఎరువుల కోసం తిరగాల్సిన పనిలేదు. యాప్‌లో బుక్ చేసుకుని, మీకు వచ్చిన క్యూఆర్ కోడ్ చూపించి నచ్చిన డీలర్ లేదా ఆర్ఎస్కే వద్ద ఎరువులు తీసుకోవచ్చని అని జేసి తెలిపారు. ఈ విధానం వల్ల రైతులకు సమయం ఆదా కావడమే కాకుండా,ఎరువులు ఎప్పుడు, ఎక్కడ అందుబాటులో ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం సూర్యప్రభ,ఎడీఏ శ్రీనివాస్ ప్రతిపాడు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత,మండల విస్తరణ అధికారి అర్జున్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ పబ్లిక్ స్కూల్ ను ఘనంగా ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి




**గుంతకల్లు జూన్ 19 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని గుత్తి రోడ్డులో గల పిడబ్ల్యు కార్యాలయం దగ్గరలోని కాకతీయ పబ్లిక్ స్కూల్ ను శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, మరియు ఎం ఈ ఓ మస్తాన్ రావు, ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల నుంచి ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరా లకు చేరేలా కృషి చేయాలన్నా రు.పాఠశాల యాజమాన్యం మోండ్ల కేశవ, సుబ్బయ్య లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భీం పోలు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అనంతగిరి మండల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి.



**అనంతగిరి మండలం. జూన్ 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా. అనంతగిరి మండలం. భీం పోలు గ్రామ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి శుక్రవారం నాడు సందర్శించి బాలికల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని భోజన సదుపాయం తో పాటు ఇతర సదుపాయాలు ఎలా ఉన్నాయి. విద్యా బోధన ఎలా ఉంది అని బాలికలను అధ్యక్షుడు ప్రశ్నించగా అన్ని సదుపాయాలు బాగానే ఉన్నాయని విద్యాబోధన చాలా బాగుందని ఎటువంటి ఇబ్బంది లేదని సమాధానం ఇచ్చారు. అనంతరం పాఠశాల హెచ్.ఎంను గిరిజన విద్యార్థినులపట్ల ప్రేమగా వ్యవహరించాలనివారియోగక్షేమాలు జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్ఎంనుకోరారు. బాలికలకు అధ్యక్షుడు మురళి వడ్డన కార్యక్రమంచేశారు ఈ కార్యక్ర మంలో మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళ. కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొరసవాడ గ్రామంలో జీవులకు చిటుక వ్యాధి నిరోధక టీకాలు



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** తొలకరి వర్షాలు కురుస్తున్నటు వంటి నేపథ్యంలో గొర్రెలు మేకలు చిటుక వ్యాధి ఎంట్రో టాక్సిమియా కి గురయ్యే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా చిటుక వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్టుగా కొరసవాడ పశు చికిత్సాలయం పశు వైద్యాధికారి డాక్టర్ అనిల్ తెలియజేశారు. శుక్రవారం నాడు కొరసవాడ గ్రామంలో సుమారు 350 జీవాలకు చిటుక వ్యాధి నిరోధక టీకాలను వేశారు. చిటుక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జూన్ 15వ తేదీ నుండి జూలై 15వ తేదీ వరకు ఉంటుందని, పాతపట్నం మండలం పరిధిలో సుమారు పదివేల జీవాలకు ఈ టీకాలను వేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గొర్రెలు, మేకలు పెంపకం దారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నేత్రుత్వం లో రాష్ట్రం అభివృద్ధి లోదూసుకు పోతుంది

**:ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుంతకల్లు జూన్ 19 (ప్రజా జ్యోతి):** చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుం దని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఈ సందర్భం గా శుక్రవారం అనంతపురం పట్టణంలోని నీలం రాజశేఖర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు టి జి భరత్ మరియు ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ మరియు జిల్లా అధ్యక్షు లు పూల నాగరాజు ఆధ్వర్యం లో నిర్వహించిన రెండేళ్లు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం లో అభివృద్ధికి నోచుకోని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకా రంతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అందుకు ఉదాహరణ ఎన్నో రకాల పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఒక పెద్ద అన్న లాగా సహాయపడ్డారని అదేవి ధంగా రెండేళ్ల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే మూడు సంవత్సరా ల్లో కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తారని మరొకసారి కూడా మన పెద్దాయన నారా చంద్ర బాబు నాయుడు ని మరలా ముఖ్య మంత్రిని చేసుకుందా మని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు,అధికార ప్రతినిధు లు, ఎంపీలు, అన్ని అనుబంధ సంఘాల నాయకు లు కార్యకర్తలు మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీ బలానికి మూల స్తంభాలు.

ఎమ్మెల్యే ఎంజీ ఆర్.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాత పట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో క్యాడర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ కార్యకర్తలే పార్టీ బలానికి మూలస్తంభాలు ఎమ్మెల్యే ఎంజీఆర్ శుక్రవారం పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం అని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు.ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కృషి వలననే భవిష్యత్తులో పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.అలాగే, నాయకత్వంపై విశ్వాసం ఉంచుకుని సమిష్టిగా ముందుకు సాగితే పార్టీకి విజయాలు ఖాయం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించా రు."ప్రజల మద్దతే పార్టీకి ప్రాణం... కార్యకర్తలే ఆ బలానికి ఆధారం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగాప్రజాదర్బార్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం శాసనసభ్యులు వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకొని, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ ప్రజా ధర్బార్ లో, 29 వినతి పత్రాలు స్వీకరించారు .రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు,వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు స్వీకరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అర్జీపై స్పష్టమైన చర్యలు తీసుకుని, 15 రోజుల్లో పరిష్కార వివరాలు ప్రజలకు తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## రైతాంగ హక్కుల కోసం సమరశంఖం.. జూన్ 30న విజయవాడను ముట్టడిద్దాం: సీపీఐ





**కూనవరం, జూన్ 19: ప్రజా జ్యోతి** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్‌రావు పిలుపునిచ్చారు.శుక్ర వారం కూనవరంలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము అధ్యక్షతన జరిగిన డివిజన్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని, ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుకు నోచుకోలేదని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, మార్కెట్ వ్యవస్థలో నెలకొన్న అవకతవకలు, పెరుగుతున్న సాగు ఖర్చులు రైతులను తీవ్ర నష్టాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. అప్పుల భారం తాళలేక పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, వారికి బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందడం లేదని అన్నారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించేలా చేయడానికి, రైతుల హక్కులు సాధించుకోవడానికి జూన్ 30న విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్.కె. రంజాన్, కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జుట్టుక సూర్యచంద్రరావు, బుడిపిటి వెంకటేశ్వర్లు, వల్లభనేని సత్యనారాయణ, వరదా బ్రహ్మం, ఎడ్ల గణేష్, పుట్టి కృష్ణార్జునరావు, కామేశ్వరరావు, ఎటపాక మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిలుస్తోంది 2026: చిన్నారుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్న అంగన్వాడీలు







**కూనవరం జూన్ 19 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో "అంగన్వాడీ పిలుస్తోంది--2026" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. సీడీపీఓ వి. మల్లికా గారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్య ప్రాధాన్యత, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆధార్ శీలా కరికుల పిల్లల సర్వతోముఖ అభివృద్ధి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.3o మరియు 4o వయస్సు గల బాలబాలికలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న విద్యా బోధన, ఆటల ద్వారా అభ్యాసం, పిల్లల అభివృద్ధిని నిరంతరం అంచనా వేసి తల్లిదండ్రులకు తెలియజేసే విధానాలను వివరించారు. అలాగే దివ్యాంగ పిల్లలకు కూడా అంగన్వాడీ కేంద్రాల్లో సమాన విద్యా అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన అవగాహన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు తొలి మెట్టుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఏ. నయోమి రాణి, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ కె. పవన్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

తహసిల్దారు లక్ష్మీ రాజు, డి టి నిజాముద్దీన్

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్వేపై బీఎల్ఓల సమావేశం





**హోళగుంద, జూన్ 19, ప్రజా జ్యోతి న్యూస్ –** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, పోలింగ్ కేంద్రాల స్థాయిలోనే ఓటర్ల జాబితాలో లోపాలను సరిదిద్దడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సంబంధిత బి ఎల్ ఓ లు నిర్దేశిత గడువులోగా, పూర్తి పారదర్శకతతో సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని తహసిల్దార్ లక్ష్మీరాజు, డిప్యూటీ తహసిల్దార్ నిజాముద్దీన్ బిఎల్ఓ లను ఆదేశించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్వే ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులతో శుక్ర వారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సర్వేలో పాటించాల్సిన విధివిధానాలపై బీఎల్ఓలకు అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుండి విస్మరించబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం, నిర్ణీత సమయం లోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ ప్రక్రియలో మరింత పారదర్శకతను పెంచేందుకు మరియు స్థానిక సమస్యలను గుర్తించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులను బి ఎల్ ఏ లను కూడా మమేకం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.సర్వే సందర్భంగా బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో కింది అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు:

**కొత్త ఓటర్ల నమోదు:**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ గుర్తించి కొత్త ఓటరుగా నమోదు చేయడం.

**తప్పుల సవరణ:**
ఓటరు కార్డులలోని పేర్లు, వయస్సు, చిరునామా వంటి తప్పులను సరిదిద్దడం.

**జాబితా ప్రక్షాళన:**
మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితా నుండి తొలగించడం. ఓటర్ల జాబితా ప్రక్షాళనలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని ఎలాంటి తప్పులకు తావులేకుండా, నిర్దేశిత గడువులోగా ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

## చైన్ లింకు దోపిడీ

పనిచేయకుండానే నిధులు స్వాహా




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జూన్ 19 :**ఉపాధిలో ఉపాయం నేర్చారు. ఉపాధిలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలనే ఆలోచనతో ఫేస్ యాఫ్ పెట్టారు.అడ్డుకట్ట ఏమో గాని కట్టమీద తట్ట మట్టి కూడా పోయకుండానే నిధులు కాజేశారు. మండలంలోని మిట్టగూడెం పంచాయతీలో కేసరి బాబురావు చెరువులో సుమారు తొమ్మిది లక్షల వరకు వర్క్ ఆర్డర్ శాంక్షన్ అయ్యింది.అయ్యిందే ఆలస్యం అందిన కాడికి నొక్కేశారు.ఎంతలా అంటే ఈ విషయం దేవుడికి తెలిస్తే దేవుడు కూడా క్షమించడనేలా కాజేశారు.ఈ గోల్ మాల్ చైన్ లింకు సిస్టంలా జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇన్ని లక్షలు కాజేయటానికి మేటీలు ఒక్కరే కారణం అంటే పొరపాటే,పని జరిగేలా చూడటం వరకు ఫీల్డ్ అసిస్టెంట్ పని,పని చేపించడం మేటీల పని,చేసిన పనిని కొలతలు వేయటం టెక్నికల్ అసిస్టెంట్ పని, క్షేత్రస్థాయిలో పని ప్రదేశాన్ని తనిఖీ చేయడం ఏపీవో బాధ్యత. ఇక్కడ ఎవరి బాధ్యత వారు నిర్వహిస్తే పని ఎందుకు జరగలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు. మేటీలు తప్పు చేస్తే ఫీల్డ్ అసిస్టెంట్ ఏం చేస్తున్నట్టు,ఫీల్డ్ అసిస్టెంట్ తప్పు చేస్తే టెక్నికల్ అసిస్టెంట్ ఏం చేస్తున్నట్టు, టెక్నికల్ అసిస్టెంట్ తప్పు చేస్తే వారి పై అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇదంతా దొంగే దొంగ అన్నట్టు ఉందని,మేటీల దగ్గర తీగ లాగితే మండల కేంద్రంలో డొంక కదిలిద్దని పలువురు ఆరోపిస్తున్నారు.మరో చెరువుపై ప్రత్యేక కథనం త్వరలో.

## పాతపట్నం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు వాహన తనిఖీలు,వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్, శుక్రవారం పాతపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు దర్యాప్తు పత్రాలు,పోలీసు సేవల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి సమీపంలో ఉన్న పాతపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల విక్రయదారులు, వినియోగదారులపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు వాహన తనిఖీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, రాత్రి గస్తీలు, అనుమానిత వ్యక్తుల తనిఖీలు నిర్వహిస్తూ నేర నియంత్రణను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, మహిళల భద్రత తదితర అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల్లో అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వేగవంతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత విశ్వాసం పెరిగే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు.అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన జిల్లా ఎస్పీ వారి విధి నిర్వహణ, సంక్షేమం, ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు.సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నమని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల దిశగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశించారు.

# రెండేళ్ల పాలనవిజయోత్సవ సభలో పాల్గొన్నఎమ్మెల్యేఎంజిఆర్.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా స్థాయి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ సంక్షేమం అభివృద్ధి సమన్వయంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే విజయోత్సవ సభల ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే ఎంజీఆర్ కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి విజయోత్సవ సభ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా సహచర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకువచ్చాయని అన్నారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.అలాగే ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, విద్య, వైద్య రంగాల్లో సాధించిన పురోగతిని ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు అందిస్తున్నాయని ఎమ్మెల్యే గోవిందరావు వివరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, శ్రీకాకుళం జిల్లా సహచర ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ ,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రసంగం




**బనగానపల్లె:జూన్=19ప్రజాజ్యోతి** ఒక్క ఛాన్స్ అంటే ప్రజలు దయ తలచి అధికారం ఇస్తే విధ్వంస పాలన సాగించారు ప్రజావేదిక కూల్చి వేతతో రాక్షస పాలన ఆరంభించారు వై నాట్ 175 అంటే ప్రజలు ఛీకొట్టి 11 సీట్లకు పరిమితం చేశారు సూపర్ 6 ను దశలవారీగా విజయవంతంగా అమలు చేస్తున్నాము గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి - రెండేళ్లలో జరిగిన అభివృద్ధికి వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలి వైసిపి నేతలు అధికారం లేకపోతే రెండేళ్లలోనే రోడ్డు ఎక్కే పరిస్థితి నెలకొంది స్థానికంగా మాజీ ఎమ్మెల్యే రెండేళ్లలో అభివృద్ధి ఏమీ జరగలేదని దుష్ప్రచారం చేస్తున్నారు వైసీపీ నేతలు అసలైన మోసగాళ్లు.. వెన్నుపోటు దారులు..అందుకే ప్రజలు వారు వెన్ను విరిసి 11 సీట్లకు పరిమితం చేశారు తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకు అందిస్తున్నాం స్త్రీ శక్తి, దీపం 2 ద్వారా పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా అందిస్తున్నాం నిజాయితీగా డీఎస్సీ ఉద్యోగాలు సాధించిన 16 వేల కుటుంబాలను గొడ్డలి పార్టీ నేతలు అవమానపరుస్తున్నారు ప్రభుత్వాన్ని విమర్శించే క్రమంలో 16 వేల టీచర్లను కించపరుస్తున్నారన్న విషయం మర్చిపోతున్నారు

**గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ పోస్ట్ అయినా ఇచ్చారా ?**

స్త్రీ శక్తి బస్సులు లేవంటూ స్థానికంగా మాజీ ఎమ్మెల్యే విమర్శలు చేస్తున్నాడు.. వారి స్వగ్రామం, బంధువుల గ్రామం ఎక్కడికైనా వచ్చి నిరూపించడానికి మేము సిద్ధం ! నేడు బనగానపల్లెలో దాదాపు రూ.1800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం దద్దనాల ప్రాజెక్టును తిరిగి పునరుద్ధరించాం బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 212 కోట్లతో రోడ్లు, వంతెనలు, కల్వర్టులు అభివృద్ధి చేస్తున్నాం 151 కిలోమీటర్ల రహదారులు రూ. 177 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నాం కేవలం ఒక గ్రామపంచాయతీ అయినా బనగానపల్లెకు ఆర్డీఓ ఆఫీస్ రావడం ఒక చరిత్ర గతంలో బనగానపల్లె నియోజకవర్గంలోని రెండు మండలాలు డోన్ లో కలిపిన అసమర్థుడు మాజీ ఎమ్మెల్యే నేడు బనగానపల్లె రూపురేఖలు మార్చుతున్నాం.. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రూ. 2-3 కోట్లతో మౌలికపాయాలను అభివృద్ధి చేస్తున్నాం నాడు నేడుతో దాదాపు 40 పాఠశాలలో నిలిచిపోయిన పెండింగ్ పనులు నేడు పూర్తి చేస్తున్నాం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశాం పాసు పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మను తొలగించాం గతంలో బనగానపల్లె లో ఇండోర్ స్టేడియంకు రూ. 2.75 కోట్లు నిధులు మంజూరు చేస్తే దాన్ని గత ప్రభుత్వంలో ముందుకు తీసుకెళ్లలేదు నేడు మళ్లీ రూ. 2.3 కోట్లతో ఇండోర్ స్టేడియం అభివృద్ధి చేస్తున్నాము రాష్ట్రంలో ఏ పంచాయతీకి లేనివిధంగా బనగానపల్లెకు రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నాము బనగానపల్లె ను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాం స్థానికంగా హిందూ ముస్లింల మధ్య సామరస్య వాతావరణం నెలకొంది కూటమి నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ అభివృద్ధిని ప్రజల్లో తీసుకెళ్లాలి స్థానిక సంస్థలు ఎన్నికల్లో అభివృద్ధి చేసే పార్టీకి పట్టం కట్టాలి గతంలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్వ వైభవం తీసుకొస్తున్నారు గ్రామాలు, బనగానపల్లె నియోజకవర్గం, రాష్ట్ర అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం రావణాసురుడి రాక్షస పాలనకు మించిన పాలన గతంలో సాగించారు బనగాలపల్లె ప్రజలను ఓట్లు అడిగే అర్హత కోల్పోయారు నాడు టిడిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధించారు యువగలం పాదయాత్ర పై ఆంక్షలు విధించారు సిగ్గు శరం లేకుండా నా సతీమణి ఇందిరమ్మపై నీ కుటుంబ సభ్యులు దాడి చేశారు మేము వ్యక్తిగతంగా ఎవరిపై ఎప్పుడు కేసులు పెట్టలేదు నీ అనుచరులపై కూడా దాడి చేసిన చరిత్ర నీది రాక్షసుడు కంటే దారుణమైన పాలన గత ఐదేళ్లు సాగించారు మూడేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వస్తాం అంటున్నారు.. గత ఐదేళ్లు అధికారంలో ఉండి మీరు ఏం చేశారు మీరు వచ్చేది లేదు చచ్చేది లేదు.. కలలో కూడా మళ్లీ వైసీపీ అధికారంలోకి వచ్చేది లేదు పుట్టినరోజు అంటే ఎవరైనా మంచి కార్యక్రమాలు చేర్పడతారు.. వైసీపీ నేతలు మాత్రం పొట్టేలును కోసి రక్త దర్పణం ఇచ్చి రఫారప్ప అంటున్నారు అందుకే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేసే రప్పాడించారు ఈ రెండేళ్లలో మాజీ శాసనసభ్యుడు 6 ధర్నాలు, 20 మీటింగులు పెడితే ఒక్క కేసు కూడా పెట్టలేదు మాది ప్రజాస్వామ్య పాలన కాబట్టే మీరు బయట తిరగ గలుగుతున్నారు గతంలో కేవలం రెండేళ్లలో నాపై 9 కేసులు పెట్టారు.. నిరసన కార్యక్రమాలు చేపట్టిన కేసులు పెట్టిన దుర్మార్గ ప్రభుత్వం మీది మిమ్మల్ని, మీ వంశాన్ని, మీ పార్టీని, చూస్తూనే ఉన్నాం.. మళ్లీ వచ్చినా మీరు చేసేదేమీ లేదు నువ్వు జీవితకాలం మాజీ గానే మిగిలిపోతావ్.. మళ్ళీ ఎమ్మెల్యేగా గెలవడం కలగానే మిగిలిపోతుంది

# నియోజవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రత్యేక దృష్టి

- పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడిని కలసిన కూన
- నాగావళి ,వంశధార నదుల అనుసంధానికి సహకరించాలని వినతి
- ఈ ప్రాజెక్టు అమలుతో జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం
- సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా
- రాష్ట్ర పి.యూ.సి ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధి పై రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రత్యేక దృష్టి వహిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై అమరావతిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు ను రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నాగావళి--వంశధార నదుల అనుసంధానానికి చేపట్టాల్సిన పనులపై ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ వివరించారు.నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, సాగునీటి వనరుల మెరుగుదల , ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆముదాలవలస నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకుడు మక్కా



**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్:**జి సిగడాం మండలం టంకాల దిగ్గువలస గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త. బిళ్ళనా రాము కుమార్తె ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన జనసేన పార్టీ నాయకులు , తూర్పు కాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబా నాయుడు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ప్రమాదానికి గురైన తేజస్విని ఆరోగ్య గురించి ఆరా తీసి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మక్కా సాయిబాబు నాయుడు తో పాటు జనసేన పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ టంకల రామకృష్ణ. కేంబూరు విష్ణుమూర్తి ,బిళ్ళనా చిరంజీవి , బొంతల నరేంద్ర , చిత్తరపు వినయకుమార్ , గూంఢ్రు పాపారావు , గూంఢ్రు. ఆదినారాయన , గూంఢ్రు. శ్యామలరావు , గార కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## మనశ్రీరామగిరి సీతారాముల ఆలయ ప్రాంగణంలో!..యోగాకార్యక్రమం!.. ముఖ్యఅథితిగా!..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ ఉండవల్లి గాంధీ బాబు!..



**వి.ఆర్.పురం,జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, పోలవరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు 2026 జూన్7నుండి21వరకుమండలలోని అన్ని గ్రామాల్లో,మండల కేంద్రాల్లో “యోగా”దినోత్సవాన్ని నిర్విరామంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.దానిలో భాగంగా వరరామచంద్రాపురం,మండలం శ్రీరామగిరి గ్రామంలోని శ్రీ సీతారాముల,రామాలయం ప్రాంగణంలో,శుక్రవారం “యోగా” కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఎం.పీ.డీ.వోలి ఎం.వి.వి.ఎస్ జగన్నాధ రావు, ఆధ్వర్యంలో,రేఖపల్లి పీ.హెచ్.సీ ఆయుష్ వైద్యురాలు డాక్టర్ స్వర్ణలత,పర్యవేక్షణలోఈ “యోగా”కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు,మాట్లాడుతూ ప్రతి రోజుయోగా చేయడంవలన ప్రతి మనిషి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని. మనోధైర్యం పెరుగుతుందని వివరించారు.ఆరోగ్యకరమైన జీవనం గడపగలుగుతారని.ప్రతి ఒక్కరూ”యోగాను”దినచర్యగా భావించి,ప్రతిరోజూకొంత సమయం కేటాయించి యోగా సాధన చేయాలని సూచించారు. దీనివల్ల మీజీవితాన్ని మెరుగుపరుచుకోవచ్చునని,ఇదే యోగా దినోత్సవం యొక్కముఖ్య ఉద్దేశంమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు(ఎం.పి.పి) కారం లక్ష్మి,జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు (జడ్పీ.టి.సి)వాళ్ళ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,యోగా మాస్టర్ ట్రైనర్లు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది,గ్రామ సచివాలయ సిబ్బంది,అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విచ్చలవిడిగామద్యం బెల్ట్ షాపులు..



**ప్రజా జ్యోతి):** రాజుపాలెం, మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామం తో పాటు కొండమూడు రెడ్డిగూడెం ఘనపవరం పలు గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు కొనసాగిస్తున్న వైనం. అంకమ్మ తల్లి దేవస్థానం సమీపంలో కొందరు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు పలువురు ఆరోపిస్తున్న సమాచారం. ఇప్పటికైనా పోలీసు అధికారులు ఎక్సైంజి అధికారులు స్పందించి బెల్ట్ షాపులను గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పుస్తకాలు మరియు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం






**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 19::** పిఎం శ్రీ జెడ్.పి.హెచ్.ఎస్. ప్లస్ కామరాజుపేట, గోకవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా. పుస్తకాలు మరియు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అడపా వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పీర్ల వెంకటేశ్వరరావు, శ్రీకాకోలు శేషు, బీజేపీ నాయకులు కాకి అయ్యప్ప, ఆదిరెడ్డి శ్రీను ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చుని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యతో పాటు మంచి విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో వాటిని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. నాగేంద్ర కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యా కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జెడ్పీ.టీ.సీ.నిధులతో హ్యాండ్ బోర్‌కు శంకుస్థాపన!..



**వి.ఆర్.పురం,జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)** మండలంలోని రేఖపల్లి అంబేద్కర్ కాలనీలో జెడ్పీ.టి.సి,నిధులతో హ్యాండ్ బోర్ ఏర్పాటు పనులకు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా!స్థానిక ప్రజలుహర్షం వ్యక్తంచేశారు.ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటూ హ్యాండ్ బోర్ కోసం ఎదురుచూస్తున్న తమకోరిక నెరవేరిందని కాలనీవాసులు ఆనందంవ్యక్తంచేశారు.ఈపనులు చేపట్టేందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు,నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమస్యలు ఎక్కడఉంటే అక్కడపరిస్కారానికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉండి పరిస్కారం చేస్తుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు మండల కార్యదర్శి పాయం రామారావు,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,ఆకోజ్ భాగ్యలక్ష్మి, బొర్రా ఆదినారాయణ,మామిడి రాజు,సూరి,స్థానిక నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ సుభాష్ గాయత్రి కళాశాల లో యోగ





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 19( ప్రజాజ్యోతి)**జూన్ నెల 21 వ తేదీ దు జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని ముందస్తు వేడుకలలో భాగంగా శుక్రవారం స్థానిక శ్రీ సుభాష్ గాయత్రి జూనియర్ కళాశాల నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువు ఎన్నో సంవత్సరాల నుంచి ఎన్నో పాఠశాలలు యోగ నేర్పిస్తున్నటువంటి యోగ గురువు ఎన్.దయాకర్ వారి శిష్యులు రాజమల్లు మనుహారిక,నాగ దాసరి స్వేచ్ఛ పాల్గొని కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి మానసిక శారీరక సమస్యలు దృశ్య యోగ అత్యవసరమని ప్రతి ఒక్కరు యోగ సాధన చెయ్యాలని మానసిక శారీరకంగా దృఢంగా ఉండాలని దానికి ఎంతగానో యోగ తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని యోగా గురించి తెలుసుకుంటూ ఆసనాలు,ప్రణయమాలు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ బైశాని శివశంకర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు సురేష్ బాబు, శివయ్య, వెంకటసుబ్బయ్య, శివకుమార్, శివరాం, ప్రియాంక, పావని తదితరులు పాల్గొన్నారు.

## పైడి వాసుదేవ రావు కుటుంబాన్ని పరామర్శించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ



**సరుబుజ్జిలి , ప్రజాజ్యోతి న్యూస్:**సరుబుజ్జిలి మండలంలో పైడి వాసుదేవ రావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలిసిన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు కిల్లి వెంకట గోపాల సత్యన్నారాయణ ఆయనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్ త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యన్నారాయణతో పాటు పలువురు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీం పోలు పంచాయతీ సచివాలయ కార్యాలయాన్ని సందర్శించిన జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి.



**అనంతగిరి మండలం. జూన్ 19. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం భీంపో లుపంచాయతీ సచివాలయ కార్యాలయాన్ని జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి సందర్శించారు సచివాలయ సేవలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని నేరుగా కార్యాలయానికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం ద్వారా అందే సేవలు ప్రతి ప్రతి ఒక్కరికిఅందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. అధ్యక్షుడు వెంట మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళ. పార్టీ కార్యకర్త చంటి తదితరులు పాల్గొన్నారు

# ప్రత్తిపాడు పీజీఆర్ఎస్ కు 75అర్జీలు

**ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించిన జేసీ అపూర్వ భారత్**

**అర్జీలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జేసీ ఆదేశం**





**కాకినాడ జిల్లా జూన్ 19 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు "ఒక నెల–ఒక గ్రామం–నాలుగు సందర్శనలు" కార్యక్రమం వరుసగా రెండో వారం శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పెద్దాపురం ఆర్డీవో పి.కృష్ణ మూర్తి, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏ.శ్రీనివాసరావు తదితరులతో కలిసి హాజరై,ప్రత్తిపాడు నియోజకవర్గం చుట్టుపక్కల ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులను అర్జీలను స్వీకరించారు. పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు, సధరం సర్టిఫికెట్, భూ రికార్డులు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, పంట నష్టం, సీసీ రోడ్లు, డ్రైన్స్, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం, స్మశాన వాటికల్లో షెడ్ ఏర్పాటు, విద్యుత్తు వంటి అంశాలపై మొత్తం75 అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ నిర్దిష్ట సమయంలోపు తగిన పరిష్కారాల అందించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ వారం ప్రజల నుంచి అందిన అర్జీలకు వచ్చే శుక్రవారం నాటికి పరిష్కారించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి లో ఉన్న సమస్యలకు అక్కడిక్కడే పరిష్కారించబడేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం జిల్లాలో "ఒక నెల- ఒక గ్రామం–నాలుగు సందర్శనలు" కార్యక్రమం క్రమం తప్పకుండ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించునేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రజల నుంచి అందిన అర్జీలను వేగంగా పరిష్కరించాలని, గ్రామ స్థాయిలో సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని అధికారులకు జేసి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసీల్దార్ ఎం సూర్య ప్రభ, ఎంపీడీవవో కుమార్ బాబు, ఇతర మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అన్ని శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.ఐ సత్యన్నారాయణ**

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**మాదక ద్రవ్యాల వినియోగంతో భవిష్యత్ నాశనం**

**ఎస్. ఐ సత్యన్నారాయణ**



**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్ :**మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని , యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్.ఐ సత్యన్నారాయణ తెలిపారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్.ఏ.పి డి. డి.ఆర్ క్యాంపెనియింగ్ లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో యువత తప్పుద్రోవ పట్టడం పట్ల ఆయన ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల కలిగే తీవ్రమైన నష్టాలు ,మానసిక సమస్యలు వాటివల్ల ఎదురయ్యే సామాజిక చట్టపరమైన ఇబ్బందులను ఆయన విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల యువత జీవితాలను ,కుటుంబాలను సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. వినియోగం వల్ల జీవితం అంధకారం అవుతుందని ,విద్యార్థులు చెడు వ్యసనాలకు , అనుమానస్పద వ్యక్తుల ప్రలోభాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు చదువు పై , వ్యక్తిత్వ వికాసం పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు.మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.మాదక ద్రవ్యాలను వినియోగించిన ,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్ మధుసూదన రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని ,అటువంటి యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నతంగా స్థిరపడాలన్నారు. యువత తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని,సమాజంలో ఆదర్శవంతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నివారణ పై చైతన్యాన్ని కల్పించే విధంగా అద్భుతమైన పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ దామోదర్ రవి కళాశాల బోధన బోధనేతర సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో మృతిచెందిన మేకలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి!..

**మేకలపెంపకందారులకు ఆదుకోవాలి!..**

**వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు!..**



**వి.ఆర్.పురం,జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మండలపరిధిలో బుధవారం,కురిసిన భారీవర్షం, ఉరుములు మెరుపులు కారణంగా పిడుగుపడి మృతిచెందిన మేకల పెంపకందారులను ప్రభుత్వం తక్షణమేఆదుకోవాలని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేదరైతులు, తమజీవనాధారమైన మేకలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా కష్టపడితే, కడుపు నింపుకునే గిరిజన,నిరుపేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఇలాంటి ఊహించని ప్రకృతి విపత్తులవల్ల వారు రోడ్డునపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు.పశుసంవర్ధక శాఖ,సచివాలయం సెక్రెటరీతో మాట్లాడి నష్టపరిహారం వచ్చేవిధంగా చూడాలని కోరారు. క్షేత్రస్థాయిలోపరిశీలన జరిపి, నష్టపోయిన గిరిజన రైతులను ఆదుకునేందుకు అధికారులు చొరవచూపాలని విజ్ఞప్తి చేశారు,మరణించిన ప్రతి మేకకు ప్రభుత్వనిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారాన్ని త్వరితగతిన లబ్ధిదారులకు వచ్చే విధంగా ప్రభుత్వ అధికారులు చొరవచూపాలని కోరారు. సర్వస్వం కోల్పోయి అధైర్య పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వంఅన్నీవిధాలా అండగా ఉండాలనిసూచించారు.పశువులు నష్టపోయిన కారం మారయ్య, కారం సీతారామయ్య, కారం సీతయ్య,ఉయికా లక్ష్మయ్య, సరియం లక్ష్మయ్య,ఉయిక చిన్నమ్మి,కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వంద్వారా నష్టపరిహారం వచ్చేవిధంగా ప్రయత్నంచేద్దామని వివరించారు అధికారులతో మాట్లాడిన వారిలో రైతులు స్థానిక వై.సి.పి, నాయకులు తదితరులు హాజరయ్యారు.

## ధర్మవరంలో నిమ్మల మణికి ముదునూరి రూ.20 వేలు ఆర్థిక సహాయం

**--కాలికి గాయంతో చికిత్స పొందుతున్న మణికి మురళీ కృష్ణంరాజు పరామర్శ**



**కాకినాడ జిల్లా జూన్ 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామం లో కాలికి గాయంతో చికిత్స పొందుతున్న నిమ్మల మణిని వైసీపీ నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శించారు.ఇటీవల కాలికి గాయమై శస్త్రచికిత్స చేయించుకున్న మణి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మణి కుటుంబానికి తన ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య,తూపాటి బాబ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ ని వీడి టీడీపి లో 600 వందల కుటుంబాలు భారీ చేరికలు



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్... తెలుగుదేశం పార్టీలోకి సుమారు 600 కుటుంబాల చేరిక పాతపట్నం మండలంలోని పలు గ్రామాల నుంచి వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఎంజీఆర్ అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలనపై విశ్వాసంతో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వందలాది కుటుంబాలు పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నాయకత్వం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై సుమారు 600 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు వారికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.సోభ గ్రామపంచాయతీ పరిధిలోని 14 హెమ్లెట్ గ్రామాల నుంచి మాజీ సర్పంచ్ అంబాటి పార్వతి గారి ఆధ్వర్యంలో సవర కేశవరావు విద్యా కమిటీ చైర్మన్, సవర రామారావు వార్డు సభ్యుడు, పడాల రామారావు మాజీ ఉపసర్పంచ్, పడాల రంగారావు మాజీ ఉపసర్పంచ్, సవర పార్వతి విద్యా కమిటీ చైర్మన్, కేసరి సతీష్ మాజీ ఉపసర్పంచ్, దోమ నారాయణరావు మాజీ ఉపసర్పంచ్ తదితర నాయకులతో పాటు సుమారు 500 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. రౌతులక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని మామిడిపల్లి గ్రామం నుంచి సర్పంచ్ ప్రతినిధి అంపోలు మధు ఆధ్వర్యంలో లోకండ గణపతి, సిద్ధభక్తుల సత్యం, సిద్ధభక్తుల లక్ష్మణరావు, బెజ్జివరపు ఫకీరు, కోసంటి సింహాచలం, తంప రాధాకృష్ణ, చంప జగదీశ్వరరావు, పెద్దింటి ఆఫీసు మాజీ వార్డు సభ్యుడు, విశ్వనాథం తదితర నాయకులతో పాటు సుమారు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పెద్దసున్నాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చాపరాయిగూడ, పూతికగూడ, నల్లకొత్తూరు తదితర గ్రామాల నుంచి మాజీ సర్పంచ్ సవర ఆనందరావు ఆధ్వర్యంలో సవర భాస్కరరావు, సవర నూకయ్య, సవర శివకుమార్, సవర రమేష్, జన్ని శంకరరావు, సోద కృష్ణారావు, జన్ని తేజేశ్వరరావు, సవర అనిల్ తదితర నాయకులతో పాటు సుమారు 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు, పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు తమను ఆకర్షించిందని పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు హామీ ఇచ్చారు. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఒకే రోజు పలు గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కుటుంబాలు టీడీపీలో చేరడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోతుగూడెంలో ఘనంగా యోగా కార్యక్రమం

**ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీ హాల్‌లో యోగా నిర్వహణ.**

**యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం:టేకీ ప్రసాద్‌బాబు.**




**మోతిగూడెం ప్రజాజ్యోతి జూన్ 19 :**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మోతుగూడెం ఏపీ జెన్కో విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మోతుగూడెం ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని యోగా సాధన చేశారు.ఉన్నతాధికారులు ఏఎస్పీ చంద్రబాబు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజినీర్ రాజారావు ఆదేశాల మేరకు సెక్యూరిటీ ఇన్‌చార్జి టేకీ ప్రసాద్‌బాబు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను సిబ్బందికి వివరించారు. సెక్యూరిటీ ఇన్‌చార్జి టేకీ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చన్నారు. యోగా పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యోగా ఉద్యమానికి ప్రోత్సాహం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు లకు సిబ్బంది తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో 85% ఉత్తీర్ణత



**హోళగుంద, జూన్ 19, ప్రజా జ్యోతి న్యూస్ –** పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 110 మంది విద్యార్థులకు గాను 94 మంది ఉత్తీర్ణులై, 85 శాతం ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్ తెలిపారు. ఈ ఫలితాలతో 2025-26 విద్యా సంవత్సరపు మొత్తం ఉత్తీర్ణత శాతం మరింత పెరిగిందన్నారు. రెగ్యులర్ పరీక్షల తర్వాత 65 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల అనంతరం 95 శాతానికి (312 మందికి గాను 296 మంది ఉత్తీర్ణత) చేరుకుందని తెలిపారు.ఈ గొప్ప విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కబీర్ సాబ్ అభినందించారు. విద్యార్థుల ఈ విజయానికి వెనుక కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పిడుగు పాటుకు గురై మృతి చెందిన మేకలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి!

### వై.కా.పా నాయకులు డిమాండ్!..



**వి.ఆర్.పురం,జూన్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)** గతమూడు రోజుల క్రితం బారీ వర్షం,మెరుపుతో మండలంలోని కొప్పల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతుల మేకలు పై పిడుగుపడి 57 మేకలుతో పాటు శబరినది ఒడ్డులో కొన్ని మేకలు మృతి చెందాయని మొత్తం 73 మేకలు చనిపోయి బాధిత రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వై.కా.పా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారం వై.కా.పా మండలకమిటీబృందం ముందుగా బాధితరైతులను పరామర్శించారు.అక్కడే పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ అధికారితో మాట్లాడి ప్రభుత్వ నామ్స్ ప్రకారం పరిహారం కాకుండా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ ప్రకారం చనిపోయిన మేకలకు పరిహారం చెల్లించాలని కోరినట్లు మండల వైకాపా కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు తెలిపారు. తదుపరిస్థానిక మండల కేంద్రంలోని ఉన్నటువంటి పశువైద్యశాలకు బాధ్యత రైతులను వెంటతీసుకొనివచ్చి వారిమేకలుబాధితుల వివరాలు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాజేశ్వరుని,కలిసి త్వరితగతిన పరిహారంవచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా (డీ.ఏ.హెచ్.ఓ) డిస్ట్రిక్ట్ యానిమల్ హస్బెండరీఆఫీసర్ తో పశువులమృతిపై మాట్లాడడం జరిగిందని నష్ట పరిహారం త్వరితిగతిన వచ్చేలాచూడాలని కోరామన్నారు.దీనికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు.ఏది ఏమైనప్పటికీ ప్రకృతి వైపరీత్యంతో,భారీగానష్టం చవిచూసినా గిరిజన రైతులను ప్రభుత్వంఅన్ని విధాల ఆదుకోవాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వడ్డాణపు చిన్న రాజారావు, మండలకమిటీ నాయకులు మోడం నరేష్,ఎస్సీ సెల్ నాయకులు కాంతారావు,మండల యూత్ నెంబర్ కోటం జయరాజు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఆవాజ్ నాయకులు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 19 (ప్రజాజ్యోతి)** బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ ) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ కడప జిల్లా అధ్యక్షులు పి, చాంద్ భాషా, బద్వేల్ పట్టణం ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్ ,అబ్దుల్ సత్తార్, మాట్లాడుతూ... ఎస్.ఐ.ఆర్. లో జరుగుతున్న సర్వేలకు హేతుబద్ధంగా నిర్వహించి అర్హుడైన ప్రతి భారతీయునికి ఓటు హక్కు కల్పించాలన్నారు బి.ఎల్.ఓ. లు సర్వే లెక్కలు తీసుకునేటప్పుడు ఆధార్, ఓటర్ కార్డులు అందరి దగ్గర ఉంటాయి కాబట్టి కనీస ప్రామాణికంగా చూడాలని వారు కోరారు. చట్టబద్ధమైన సిటిజన్షిప్ అర్హతకు హాని కలిగించకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారతదేశంలో నూటికి 60 % మంది ఓటర్లకు, జనన ధ్రువీకరణ పత్రాలు, భూమి రెవెన్యూ పత్రాలు, మెట్రికులేషన్ సర్టిఫికెట్లు, నివాసపు రుజువులు గ్రామాలలోనూ, పేదల పేటలోనూ ఉండవని గుర్తించాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. సర్వేలు హేతుబద్ధంగా జరగాలని వారు డిమాండ్ చేశారు. పేదల, అణగారిన వర్గాల, చదువులు, ఆస్తులు లేని వారి ఓట్ల హక్కులను కోల్పోయే పరిస్థితిని తీసుకు రాకూడదని వారు తెలిపారు. బతుకుతెరువు కోసం వలస కార్మికులుగా వెళ్లినవారు, ఇతర దేశాలకు ఉపాధి కోసం తరలినవారు, పక్క రాష్ట్రాలలో, పక్క జిల్లాలలో ఉపాధి కొరకై ఉద్యోగరీత్యా వెళ్ళిన వారు మూడు నెలలకు ఒక మారు, మూడు సంవత్సరాల ఒక మారు వచ్చి వెళుతూ ఉంటారని, వారి ఉపాధి ఉన్న పని ప్రదేశంలో వాళ్లకు ఓట్లు, సిటిజన్షిప్ ఉండదని అటువంటి వారిని ఇరుగుపొరుగు వారిని విచారించి జన్మస్థలమైన స్థానికంగానే ఓట్లు కొనసాగించాలని అన్నారు. అర్హత ఉన్నా ఓట్లు తొలగిస్తే ఆ తప్పిదాన్ని ఎన్నికల కమిషన్ బాధ్యత వహించాలని హెచ్చరించారు, ఎస్ ఐ ఆర్ సర్వేలో ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో ముస్లిం యువ నాయకులు ఎస్, మాహీర్ ,ఆవాజ్ నాయకులు మహమ్మద్‌అలీ నాగూర్ కరిముల్లా ,ఖాదర్ భాష ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా తిరుమలకు కాంగ్రెస్ నేతల పాదయాత్ర



**బ్రహ్మంగారి మఠం- ప్రజా జ్యోతి జూన్ 19** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి నుంచి తిరుమలకు కాలినడకన పాదయాత్రగా బయలుదేరారు. ఏఐసీసీ సభ్యులు సుంకర పద్మశ్రీ, గుండ్లకుంట్ల శ్రీరాములు, కడప డీసీసీ జిల్లా సెక్రెటరీ మరియు బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు సోమ అమర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు.శ్రీవారి మెట్ల వద్ద శ్రీవారికి పూజలు నిర్వహించిన అనంతరం వారు పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీకి భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన నేతృత్వంలో దేశం మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ విస్తరణే లక్ష్యం కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో సేంద్రియ వ్యవసాయదారుల సమావేశం



**ఎమ్మిగనూరు జూన్ 19(ప్రజా జ్యోతి ):** కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో సేంద్రియ వ్యవసాయదారుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సేంద్రియ మరియు సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆదోని ఎమ్మెల్యే పి.వి. పార్థసారథి మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెంపుతో పాటు నేల ఆరోగ్యం మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సేంద్రియ వ్యవసాయం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ సహజ మరియు సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రాలు అందిస్తున్న శిక్షణలు మరియు సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి నాణ్యమైన దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారం, పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణలు మరియు క్షేత్రస్థాయి సూచనలు అందిస్తూ సేంద్రియ వ్యవసాయ విస్తరణకు కృషి విజ్ఞాన కేంద్రం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయంలో విశిష్ట సేవలు అందించిన రైతులు మరియు సేంద్రియ సంస్థలను సన్మానించి ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేశారు. అనంతరం సహజ వ్యవసాయం అవకాశాలపై ప్రముఖులు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు సేంద్రియ వ్యవసాయదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతుల అందించి ప్రోత్సహించిన బి.లక్ష్మి రెడ్డి




**కౌతాళం జూన్ 19 ప్రజా జ్యోతి** గత సంవత్సరం బదినేహాల్ గ్రామంలోని ప్రాథమిక కన్నడ పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బదినేహాల్ గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు బి.లక్ష్మి రెడ్డి ఎనిమిది మంది విద్యార్థులకు దుస్తులు బహుమతిగా అందించారు. వారికీ ఎంతో అభినందనీయమైన కార్యం.వారి ఈ మహత్తర సేవ విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించడమే కాకుండా, సమాజంలో విద్య పట్ల అవగాహనను పెంపొందించే ఒక మంచి ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తపరచడం ఎంతో ఆనందకరమైన విషయం అని వారి సేవాభావాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ,కన్నడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే. అరుణజ్యోతి, ఉపాధ్యాయులు ఐ. వీరేష్ మరియు యు.అంబరేష్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.బదినేహల్ గ్రామంలోని ప్రాథమిక కన్నడ పాఠశాల తరఫున మరోమారు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాము అని వారు కోరారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి




**ఎమ్మిగనూరు జూన్ 19 (ప్రజాజ్యోతి ):** మండలం పరిధిలో ని కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి రైతులకు ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘానికి సంబంధించిన ఎరువుల గోదామును ప్రారంభించారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఓటీపీ విధానం ద్వారా పారదర్శకంగా ఎరువులను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సహకార సంఘం ఆవరణలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని విధాలుగా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రైతుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, స్థానికంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.అనంతరం గత నెలలో ఎర్రకోట గ్రామ పర్యటన సందర్భంగా గ్రామస్తులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎల్‌ఎల్‌సీ కాలువను పరిశీలించారు. కాలువకు అడ్డంగా ఉన్న మట్టి పిల్లర్లు, సిమెంట్ దిమ్మలు, కట్టెలను తొలగించి నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే -82, -83, -84 కాలువలను సందర్శించి, కాలువల ఇరువైపులా పెరిగిన కంపు చెట్లను తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కడిమెట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు విరూపాక్షి రెడ్డి, మాజీ అధ్యక్షులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేటీ వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గౌస్ పీరా, డైరెక్టర్లు మురళీకృష్ణారెడ్డి, కేసన్న, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డి



**కౌతాళం జూన్ 19 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే పోదలకుంట, హాల్వి, ఉరుకుంద మరియు కామవరం గ్రామలలో నిర్వహిస్తున్న సర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డి శుక్రవారం రోజున తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మరియు నమోదవుతున్న వివరాలను పరిశీలించి కార్యక్రమాన్ని ఎన్నికలు సంఘం నిబంధనలు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సర్ 2025 కార్యక్రమం విజయవంతంగా అములు కావాలంటే క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి కచ్చితమైన వివరాలను సేకరించాలని నమోదైన సమాచారాన్ని జాగ్రత్తగా ధ్రువకరించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాటు లేకుండా పనులను పూర్తి చేసి ఓటర్ జాబితా సమగ్రతను కాపాడాలని సూచించారు. సర్ 2025 కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి మరణించిన, వేరేప్రాంతాలకు మారిన మరియు డూప్లికేట్ ఓటర్లు వివరాలను పరిశీలిస్తారు. అలాగే అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడంతో పాటు ఓటర్లు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా ధ్రువకరించుకోవాలని సూచించారు. మరియు ఓటర్లు ఏన్యుమీరేషన్ ఫారం ను తీసుకున్న తర్వాత తమ గుర్తింపు కార్డు పాస్పోర్ట్ సైజు ఫోటోను ఇచ్చి అవసరమైన సమాచారం సంబంధిత పత్రాలను బిఎల్వోలకు అందించి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్ మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు ఎమ్మార్వో రజినీకాంత్ రెడ్డి ఆదేశించారు.

## అప్రమత్తతే ఆయుధం.. నేరాల నియంత్రణే లక్ష్యం!

**ఎటపాకలో 'మహిళా భద్రత'పై అవగాహన సదస్సు**

**పోలీసు--శిశు సంక్షేమ శాఖల సమన్వయ సమావేశం**



**ఎటపాక, జూన్ 19 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహిళలు, పిల్లల భద్రత మన అందరి బాధ్యత" కార్యక్రమంలో భాగంగా ఎటపాక యువజన శిక్షణా కేంద్రంలో శుక్రవారం క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ, రంపచోడవరం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం. కన్నపరాజు, మండల శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారిణి అరుణ, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పర్యవేక్షకురాలు పావని ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సచివాలయ మహిళా సంరక్షక పోలీసులు, ఆశా కార్యకర్తలు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళలు, ఆడపిల్లలు ఎదుర్కొనే సమస్యలను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమకు అండగా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉన్నాయనే విశ్వాసాన్ని కల్పించాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై అన్యాయం, వేధింపులు లేదా ఇతర నేరాలు జరిగినట్లయితే బాధితులు భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నేరాలకు పాల్పడిన వారికి చట్టం ప్రకారం కఠిన శిక్షలు తప్పవని ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో మహిళలు, పిల్లలపై ఎలాంటి అకృత్యాలు జరగకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో మరింత అప్రమత్తంగా పనిచేసి నేరాల నివారణకు కృషి చేయాలని సిబ్బందికి అధికారులు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మహిళా భద్రత, బాలల సంక్షేమం, చట్టాలపై అవగాహన, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు.

## ప్రజలకు సులభమైన, నాణ్యమైన రాకపోకలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం....





మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు గారు.. కౌతాళం నందు 20లక్షలతో సీసీ రోడ్ శంకుస్థాపన....పట్టుదల,చిత్తశుద్ధి మరియు మాటకు కట్టుబడే ప్రభుత్వం మాది...టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ గారు సింగిల్ విండో చైర్మన్ వెంకట పతిరాజు గారు...ఇంచార్జ్ వర్యులు రాఘవేంద్ర రెడ్డి గారి చొరవ, కృషికి అభినందనీయం... సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు కురువ వీరేష్ గారు...ఈరోజు కౌతాళం మండలం కేంద్రం నందు వయా కౌతాళం నుండి మురిణి రోడ్డు నందు ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు మరియు వాహనదారులు ఇబ్బందికి గురవుతున్న దారికి ఈరోజు 18లక్షలతో పనులు ప్రారంభం చెయ్యడం జరిగినది. దీనిని చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల కష్టం గుర్తించి శాశ్వత పరిష్కారం దిశగా అవకాశం కల్పించిన ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారికి జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య గారికి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గుంతలు లేని రాష్ట్ర రోడ్ల నిర్మాణం, ప్రజలకు సులభమైన రవాణా వ్యవస్థ కల్పించడమే ముఖ్య ధ్యేయం అని దీనికి మన ముఖ్య మంత్రి ఉప ముఖ్యమంత్రి కృషి వెలకట్టలేనిది అని తెలియజేశారు. మరియు అదేవిధంగా మండల కేంద్రం నందు కోటి రూపాయలతో సీసీ రోడ్లు మట్టి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రతి వీధి తిరిగి స్వయంగా పరిశించడం జరిగినది. మండలం కేంద్రం నందు వార్డు ప్రజలు తీవ్రంగా ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నది కూటమి ప్రభుత్వం గుర్తించి శాశ్వత పరిష్కారం చేసి నిరూపించుకుంటుందని, గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి అభివృద్ధిని గాలికి వదిలేసిందని, అందుకోసమే కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో అఖండ విజయం అందించి 164 సీట్లతో ఆదరించారని, ప్రజల నమ్మకం వమ్ముచేయకుండా పారదర్శకతతో పనులు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు డా" రాజనందు, ముకన్న,గిరి,అయ్యప్ప,రమేష్,కృష్ణ, గొట్టయ్య,అమ్మువలి, నభిసబ్, లింగేశ్ రేవన్న,తయన్న, మొదలగు కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది

# రిజర్వేషన్ తగ్గింపుతో బీసీలకు ద్రోహం చేసిన జగన్ మంత్రి నిమ్మల రామానాయుడు





**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 19.** రిజర్వేషన్ తగ్గింపుతో బీసీలకు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ తీరని ద్రోహం చేసారని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. యలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామంలో రూ.3 కోట్లతో కోపనాటి కృష్ణమ్మ అగ్నికుల క్షత్రియుల స్కిల్ డెవలప్మెంట్ భవన నిర్మాణానికి మంత్రి నిమ్మల శుక్రవారం శంకుస్థాపన చేశారు. పాలకొల్లు లోని తమ ఇంటి నుంచి కట్టు పాలెం వరకు పది కిలోమీటర్లు సైకిల్ పై వెళ్లారు. మార్గ మధ్యలో ప్రజలను పలకరిస్తూ.... సమస్యలు ఆలకిస్తూ అందరితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీలకు స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ కల్పించింది టిడిపి అని అన్నారు. అటువంటి రిజర్వేషన్ లను నాటి ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు ఏ ముఖ్యమంత్రి రిజర్వేషన్ తగ్గించలేదని స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వం లో రిజర్వేషన్ 24 శాతానికి తగ్గించి బీసీలకు జగన్ ద్రోహం చేశాడన్నారు. రిజర్వేషన్ తగ్గించడం వలన 16 వేల విలువైన పోస్టులను బీసీలు కోల్పోయారన్నారు. వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు గోదావరి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అగ్నికుల క్షత్రియుల కష్టాల్లో భాగస్వామ్యం అయ్యారని అగ్నికుల క్షత్రియుల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అప్పట్లో ఇచ్చిన హామీని నేడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ రూపంలో అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని బీసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ టిడిపి అని, బీసీలు అంటేనే టిడిపి, టిడిపి అంటేనే బీసీ అంటూ అనుబంధం విడదీయలేనిదని వ్యాఖ్యానించారు. సామాన్యులు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానేత ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోనూ బీసీలకు పెద్దపీట వేస్తూ అటు అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. అందులో భాగంగా పాలకొల్లులో గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపానికి గత టిడిపి ప్రభుత్వంలో కోటి 50 లక్షలు, నేడు కూటమి ప్రభుత్వంలో మరో మూడు కోట్లు నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ప్రతి గ్రామంలోనూ గౌడ శెట్టిబలిజ సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిదులిచ్చినట్లు చెప్పారు . మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా అహర్నిశలు పనిచేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కూటమి నాయకులు, యలమంచిలి మండలం కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బదిలీ పొందిన ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలి

**– డిఈఓ కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి.**





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 19 (ప్రజాజ్యోతి)** గత ఏడాది విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేని కారణంగా అదే పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేసి, వారు బదిలీ పొందిన స్థానానికి పంపాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ కోరారు. శుక్రవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో డిఈవో షేక్ షంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ సాధారణ బదిలీల్లో బదిలీ పొంది, వారి స్థానంలో రిలీవర్ లేని కారణంగా పలువురు ఉపాధ్యాయులు వారు పనిచేసిన పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ప్రాతినిధ్యాలు చేసినా సరైన స్పందన లేదని ఆరోపించారు. ప్రస్తుతం విద్యాశాఖ జూన్ 20వ తేదీని ప్రాతిపదికగా తీసుకొని పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల రేషనలైజేషన్ నిర్వహించి, ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను చేపట్టనున్నందున, పని సర్దుబాటు ప్రక్రియ కంటే ముందుగానే బదిలీ పొంది రిలీవర్ లేక అదే పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయులను వారు బదిలీ పొందిన స్థానానికి రిలీవ్ చేసి పంపాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు హై స్కూల్ ప్లస్ లలో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీకి నోచుకోక విద్యా బోధనకు ఆటంకం ఏర్పడి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. హై స్కూల్ ప్లస్ లలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ద్వారానే భర్తీ చేసి విద్యా బోధనకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఉన్నత పాఠశాలలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను పదోన్నతులు నిర్వహించి భర్తీ చేయాలని కోరారు. పదోన్నతులు నిర్వహించే వరకు ఉపాధ్యాయులను పని సర్దుబాటు చేయాలని, అవసరమైతే అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలన్నారు. ఎంటిఎస్ ఉపాధ్యాయులకు సైతం తక్షణం కౌన్సిలింగ్ నిర్వహించి స్థానాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జి రాగంపేట జగనన్న లేఅవుట్‌లో ఎమ్మెల్యే చిన్నరాజప్ప అవినీతిపై దవులూరి దొరబాబు ఫైర్

### లబ్ధిదారులపై ఒత్తిడి,పట్టాలు లాక్కోవడం,కామన్ సైట్లు కబ్జా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు




**కాకినాడ జిల్లా జూన్ 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం శివారు జి. రాగంపేట గ్రామంలోని జగనన్న లేఅవుట్‌లో కూటమి ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,పెద్దాపురం వైసీపీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు ఆరోపించారు. లేఅవుట్‌లోని లబ్ధిదారులు,వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మరియు ఆయన తనయుడు నిమ్మకాయల రంగనాగ్ తమ సొంత ఆస్తులను పెంచుకుంటున్నారని ఆరోపించారు. ఫేజ్-2లో ఉన్న 40 మంది బడుగు,బలహీన వర్గాలకు చెందిన లబ్ధిదారులను బెదిరించి,భయపెట్టి పట్టాలు లాక్కొని, రంగనాగ్‌కు సంబంధించిన 30 ఎకరాల లే అవుట్ కోసం 40 అడుగుల సీసీ రోడ్డు వేయించారని దొరబాబు విమర్శించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన జగనన్న లేఅవుట్లలో స్కూల్, గుడి, పార్కులు వంటి సామూహిక అవసరాల కోసం కామన్ సైట్లు కేటాయించారని, అయితే ప్రస్తుతం ఆ స్థలాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మూడు సంవత్సరాలుగా నివాసం ఉంటున్న జగనన్న లేఅవుట్ కాలనీ వాసులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా, రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం పేదల సొంతింటి కలను దెబ్బతీస్తున్నారని దొరబాబు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు అండగా నిలబడి న్యాయపోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కంటి సాయిప్రసాద్, ఊబా జాన్ మోజేష్, నిడదవోలు రాంబాబు, ఆవాల లక్ష్మీనారాయణ, మిరియాల లోవరాజు, మన్యం చంద్రరావు, పాగా సురేష్ కుమార్, ఇరుసమళ్ళ సాయి, బొబ్బరాడ సత్తిబాబు, గవరసాన సూరిబాబు, ఆరెళ్ళ వీర్రాఘవరావు, పల్లా గంగారావు, లింగం శివప్రసాద్, కంటే వీర్రాఘవరావు, గోపు మురళీ, బండారు వీరబాబు, కరణం భానుకుమార్, కరణం రాజకుమార్, నల్లల గోవిందు, సయ్యద్ కరీం జానీ, ఇనకొండ విష్ణుచక్రం, మాగాపు గోపీ, నరాలశెట్టి త్రినాథ్, వీరభద్రరావు, ఒబిలిశెట్టి పెద్దకాపు, రఫీ, సహార రమేష్, గుర్రాల యాకూబ్, విజ్జపు రాజశేఖర్, సత్యభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 19 (ప్రజాజ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం ఓబులాపురం దగ్గరలో గల వివేకానంద సేవాశ్రమంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి గారి ఆదేశాల మేరకు కాశినాయన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లూరు పెద్ద ఖాజావలి గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు స్వీట్లు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 2029 ఎలక్షన్ లలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ అయితాడని ధీమా వ్యక్తం చేశారు అంతేకాకుండా కాశినాయన మండలంలో ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయబ్ రసూల్ తది తరులు పాల్గొన్నారు.

# ఎరువులు పంపిణీ ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా పంపిణీ చేయాలి

## మండల వ్యవసాయ అధికారి శేషాద్రి



**కౌతాళం జూన్ 19 ప్రజా జ్యోతి** శుక్రవారం రోజున కౌతాళం మండలంలో వివిధ గ్రామాల నందు ఉన్న ఆర్ఎస్కే లకు యూరియా డిఏపి రావడం జరిగింది. మండలంలోని రైతాంగానికి వ్యవసాయ శాఖ తరపున విజ్ఞప్తి ఎరువుల పంపిణీ ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా జరుగుతున్నది ఇందులో రైతులకున్న ఎకరాలు బట్టి వారి వేసే పంటను బట్టి ఎన్ని ఎకరాలు ఉన్న ఎకరాకు నిర్దేశించిన మోతాదు ప్రకారం వేసిన పంటకు తగ్గట్టుగా ఇవ్వడం జరుగుతుంది. ఇందుకుగాను రైతు ఆర్ఎస్కే అసిస్టెంట్ ద్వారా తాను వెయ్యబోయే పంటను ముందుగా ఆర్ఎస్కే అసిస్టెంట్ ను కలిసి మార్పు చేసుకొనవలెను లేదా గత సంవత్సరం వేసిన పంట ఆధారితంగా మీకు ఆ మోతాదుకు తగ్గట్టుకు ఎరువులు కేటాయించబడతాయి.కేటాయించబడిన ఎరువులను మూడు దఫాలుగా ఇవ్వబడతాయి ఒక్కొక్క దాపకు 20 రోజుల్లో వ్యవధి చొప్పున పంపిణీ చేయబడుతుంది. ప్రతి రైతుకి ఏపీఎంఎస్ యాప్ లో సూచించిన విధంగా పూర్తిగా మొదటి డఫాలో ఎంతవరకు కేటాయించబడితే అంతవరకు మీరు తీసుకోవడానికి ఆస్కారం ఉన్నది.ఒక ఎకరా రెండెకరాలు ఉన్న రైతులకి మాత్రం మొదటి డఫాలో ఎరువులు మొత్తం చూపిస్తాయి వాటిని మీరు పొందగలరు. సదరు ఎరువులు మీరు మీ భూములున్న గ్రామం లో ఉన్న ఆర్ఎస్కే లోనే పొందగలరు. అంతేకాకుండా రైతులు ఏపీఎంఎస్ యాప్ వారి మొబైల్ లో డౌన్లోడ్ చేసుకొని లాగిన్ అవ్వడం వల్ల ఎరువులకు సంబంధించిన వివరాలు మరియు పంటకు సంబంధించిన పురుగుమందులు తెగుళ్లు, వాతావరణ పరిస్థితులు అన్నీ కూడా ఆ యాప్ ద్వారా తెలుసుకోబడతాయి. ఈ దినము మండల వ్యవసాయ అధికారి కౌతాలంవారు ఉరుకుంద గుడి కంబాలి గ్రామాలలో యూరియా మరియు డిఏపి పంపిణీ పర్యవేక్షించారు. తదుపరి రైతులకు యాప్ ద్వారా యూరియా డిఏపి పంపిణీ చేయడం జరిగింది.రైతులకు ముఖ్య గమనిక మండలంలోని ఏ ఎరువు దుకాణాల్లో అయినా యూరియా డిఏపి అమ్మకాలకు ఇతర ఎరువులు లింకు ద్వారా తీసుకోవాలని బలవంతపు అంటె కట్టడాలు జరిగితే తక్షణమే మండల వ్యవసాయ అధికారి వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులకు ఎటువంటి లింకులు తావివ్వకుండా ప్రతి గ్రామంలో యూరియా మరియు డిఏపి,రైతు సేవా కేంద్రాల నుండి పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేషాద్రి, ఎంపీఓ రాజు, అగ్రికల్చర్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అట్లూరు భూ సమస్యల పరిష్కారానికి డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు భరోసా





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 19 (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా నేడు బద్వేలు నియోజకవర్గం, అట్లూరు మండల వేదికగా భూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బద్వేలు నియోజకవర్గంలో ప్రభుత్వ, డీకేటీ భూములు అధికంగా ఉండటంతో భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అట్లూరు మండల వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్ గారితో కలిసి పాల్గొన్న ఆయన, నాలుగు వారాల వ్యవధిలో నమోదైన ప్రతి ఫిర్యాదును పరిష్కరించే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు 300కు పైగా రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు నమోదు అయ్యాయని, వాటన్నింటినీ నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ' థార్ 'గ్యాంగ్ హల్చల్ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎస్సై రామకృష్ణ సూచన



**తాళ్లపూడి, జూన్19, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల పరిధిలో ఈ మధ్యకాలంలో బీహార్ "థార్ గ్యాంగ్" కలవరపెడుతున్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన అత్యంత ప్రమాదకరమైన ఈ గ్యాంగ్ ఈ ప్రాంతంలో సంచరిస్తోందని నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ గ్యాంగ్ సభ్యులు పగటిపూట ఇళ్లు, షాపుల వద్ద రెక్కీ నిర్వహించి, రాత్రి సమయంలో చోరీలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ మండల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలంతా చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ ఇంటి వద్ద, దుకాణాల వద్ద, వీధి చివర్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా దేవాలయాలు, ప్రధాన కూడళ్లు, బ్యాంకులు, బంగారం షాపులు, ఏటీఎంల దగ్గర సిసి కెమెరాలు లేకుంటే వెంటనే అమర్చుకోవాలి అని అన్నారు. కెమెరా ఉంటేనే దొంగలను గుర్తించడం వీలుగా ఉంటుందన్నారు.గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులుఅనుమానంగా తిరుగుతూకనిపిస్తే వెంటనే వాళ్ల ఫోటో తీసి వారి కదలికలను గమ నించాలన్నారు. అంతేకాకుండా ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే 112 నెంబర్‌కు గానీ, తాళ్లపూడి పోలీస్ స్టేషన్: కు గానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. రాత్రి పూట ఇంటికి సరైన తాళాలు వేసుకొని ఇంటి బయట పరిసరాల్లో లైట్లు వెలుగుతూ ఉండాలన్నారు. దొంగలను పట్టుకోవాలంటే ప్రజల సహకారం చాలా అవసరమని మీరు ఇచ్చే ఒక్క సమాచారం వంద మందిని కాపాడుతుందన్నారు. భయపడకుండా ధైర్యంగా మాకు సమాచారం ఇవ్వండి" అని ఎస్సై టి. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా పోలీసు గస్తీ ముమ్మరం చేశారు. థార్ గ్యాంగ్' ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయన్నారు

## ఎరువులు దుకాణంలో రైతులు ఎరువులు తీసుకోవాలంటే లింకులు పెట్టడం ఏమిటి



తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

:-లింకులు లేకుండా రైతులకు ఎరువులు ఇవ్వండి...

:-సరైన వర్షాలు లేక ఇప్పటికే నష్టపోయిన రైతులు

**రాష్ట్రంలో రైతులకు లింకులు లేకుండా ఎరువులు అదే విధంగా కృషి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్.**

**కౌతాళం జూన్ 19 ప్రజాజ్యోతి** కౌతాళం రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల దుకాణంలో ప్రభుత్వం పెంచిన ధరలే కాకుండా, రైతులు ఎరువులు తీసుకోవాలంటే ఇతర ఎరువులు తీసుకోవాలని లింకులు అంటకట్టడం ఏమిటి అని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎరువులు తీసుకోవాలంటే ఇతర లింకులు లేకుండా ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్ ఆధారంతోనే రైతులకు ఎరువులు ఇస్తున్నారని అడివప్ప గౌడ్ తెలిపారు. యుద్ధాలు జరుగుతున్నాయి కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల దుకాణుల యజమానులు దీని ఆసరాగా చేసుకొని ఎరువుల కొరతతో లింకులు అంటకడుతూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.సరైన వర్షాలు లేక ఇప్పటికే రైతులు రెండుసార్లు, మూడుసార్లు విత్తనాలు పెట్టి రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన చెందారు. ఏదో ఉన్న దానిని ఎరువులు వేద్దామంటే రైతులకు లింకులు అంటకట్టడం సరైంది కాదని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి మరియు రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఉండే ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు రైతుల దృష్టిలో ఉంచుకొని రైతులకు లింకులు లేకుండా ఎరువులు అంతే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మండల వ్యవసాయ అధికారులు స్పందించక పోవడం వల్ల ఫర్టిలైజర్ షాప్ యజమానులకు ఇంతకూడా భయం లేదని అన్నారు. ఫర్టిలైజర్ షాప్ వారు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కౌతాళంలో 20 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన టిడిపి నాయకులు

**కౌతాళం జూన్ 19 ప్రజా జ్యోతి** ప్రజలకు సులభమైన, నాణ్యమైన రాకపోకలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు కౌతాళం నందు 20లక్షలతో సీసీ రోడ్ శంకుస్థాపన పట్టుదల,చిత్తశుద్ధి మరియు మాటకు కట్టుబడే ప్రభుత్వం మాది,టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ సింగిల్ విండో చైర్మన్ వెంకటపతిరాజు,ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి చొరవ, కృషికి అభినందనీయం సీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు కురువ వీరేష్ శుక్రవారం రోజున కౌతాళం మండలం కేంద్రం నందు వయా కౌతాళం నుండి మురిణి రోడ్డు నందు ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు మరియు వాహనదారులు ఇబ్బందికి గురవుతున్న దారికి ఈరోజు 18లక్షలతో పనులు ప్రారంభం చెయ్యడం జరిగినది. దీనిని చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల కష్టం గుర్తించి శాశ్వత పరిష్కారం దిశగా అవకాశం కల్పించిన ఎన్. రాఘవేంద్ర రెడ్డికి,జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్యకి అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గుంతలు లేని రాష్ట్ర రోడ్ల నిర్మాణం, ప్రజలకు సులభమైన రవాణా వ్యవస్థ కల్పించడమే ముఖ్య ధ్యేయం అని దీనికి మన ముఖ్య మంత్రి ఉప ముఖ్యమంత్రి కృషి వెలకట్టలేనిది అని తెలియజేశారు. మరియు అదేవిధంగా మండల కేంద్రం నందు కోటి రూపాయలతో సీసీ రోడ్లు మట్టి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రతి వీధి తిరిగి స్వయంగా పరిశించడం జరిగినది.మండలం కేంద్రం నందు వార్డు ప్రజలు తీవ్రంగా ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నది కూటమి ప్రభుత్వం గుర్తించి శాశ్వత పరిష్కారం చేసి నిరూపించుకుంటుందని, గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి అభివృద్ధిని గాలికి వదిలేసిందని, అందుకోసమే కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో అఖండ విజయం అందించి 164 సీట్లతో ఆదరించారని, ప్రజల నమ్మకం వమ్ముచేయకుండా పారదర్శకతతో పనులు చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు డా" రాజనందు, ముకన్న,గిరి,అయ్యప్ప,రమేష్,కృష్ణ, గొట్టయ్య, అమ్ము వలి,నభిసబ్,లింగేశ్,రేవన్న,తయన్న, మొదలగు కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది.

## రైతులకు యూరియా పంపిణీ చేసిన తేదేపా నాయకులు



**నందవరం జూన్ 19(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు భాస్కర్లచంద్రశేఖర్,నందవరం ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం చైర్మన్ ధర్మాపురం గోపాల్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ ధర్మాపురం గోపాల్ ఆధ్వర్యంలో సొసైటీ నందు రైతులకు యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎరువుల కొరత,అధిక ధరల సమస్యలు రైతులను ఇబ్బందులకు గురి చేశాయని,ప్రస్తుతం ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ఎరువుల సరఫరాను పటిష్టంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వ్యవసాయ రంగ అభివృద్ధే రాష్ట్రాభివృద్ధికి మూలమని భావించి రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,సాగునీటి సదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కుని అధిక దిగుబడులు సాధించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరిత,టీడీపీ గ్రామ అధ్యక్షులు బీమ శేఖర్,నాయకులు శంకరమ్మ సుదీర్,మిట్ట సోమపురం వీరేష్,ధర్మపురం చంద్రశేఖర్,మల్లికార్జున, ఈరన్న, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బెబ్బులి ఎక్కడ?

**రేడియో కాలర్ పనిచేయక పోవటం తో అయోమయం లో అధికారులు..**

**కేరళ నుండి తెప్పించిన భారీ డ్రోన్ తో అటవీ ప్రాంతాన్ని మొత్తం జల్లెడ పడుతున్న అటవీ శాఖ అధికారులు..**

**ట్రయల్ రన్ లో భాగంగా ఛార్జింగ్ లేకపోవటం వలన కిందకు పడి డ్రోన్ గల్లంతు...**





**దేవీపట్నం జూన్ 19(ప్రజా జ్యోతి):** ఈనెల మూడో తేదీన దేవీపట్నం మండలం గంగంపాలెం ముంపు గ్రామంలో 12 ఆవు దూడలు రెండు గేదె దూడలు చంపిన విషయం తెలిసిందే అక్కడ నుండి డి రావిలంక నేలకోట పూడిపల్లి పోశమ్మ గండి నేలకోట తదితర పునరాస గ్రామాల కొండలపై విశ్రాంతి తీసుకుంటూ వారం రోజుల తర్వాత చిన్న రమణయ్యపేట ముంపు గ్రామంలో అవును చంపింది ఆ తర్వాత పాపికొండల అభయార ణ్యంలోకి ప్రవేశించింది పాపికొండలు అభయా రణ్యంలో రెండు మూడు రోజులు పులి మెడలో ఉన్న రేడియో కాలర్ ద్వారా పులి ఎక్కడుందనే సమాచారం తెలిసేది అయితే రెండు రోజులుగా రేడియో కాలర్ పనిచేయకపోవడంతో పులి పాపికొండల అభయారణ్యంలో ఉందా లేక గోదావరి దాటి ఏలూరు జిల్లాప్రాంతాలకు వెళ్లిందా అని అధికారులు అయోమయంలో ఉన్నారు అయితే ముంపు గ్రామాల్లో జన సంచారం లేక భూములు బీడు భూములు గా మారి మొక్కలు గడ్డి మొలకెత్తడం గుబురుగా పొదలు ఉండడంతో రేడియో కాలర్ పనిచేయట్లేదా లేక బ్యాటరీ చార్జింగ్ అయిపోయిందా అటవీ శాఖ అధికారులు రెస్క్యూ సిబ్బంది అయోమయం లో ఉన్నారు

### పనిచేయని డ్రోన్

గురువారం కేరళ నుండి ఒక డ్రోన్ నలుగురు బృందం పులికి మత్తు ఇచ్చేందుకు వచ్చారు దండంగి ముంపు గ్రామం వద్ద ట్రయల్ రన్ వేశారు ట్రయల్ రన్ లోనే బ్యాటరీ చార్జింగ్ లేకపోవడం లేక సాంకేతిక లోపం తోనో డ్రోన్ కిందకు పడిపోయింది శుక్రవారం డ్రోన్ ఆచూకీ లేదు ఇలా ఉంటే పులి ని ఇక బంధించటం కష్టమే అని గిరిజనులు వాపోతున్నారు..

# విద్యాభివృద్ధికి విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎనలేని కృషి: శ్రీనివాసరావు

కూటమి ప్రభుత్వంలో కుటుంబంలోని విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం వర్తింపు
గత వైసిపి ప్రభుత్వం లో విద్యార్థులకు అమ్మ ఒడి పథకం రెండేళ్లు మొండి చేయి చూపింది.
రెండేళ్ల కూటమి పాలనలో రెండో విడత తల్లికి వందనం పథకం త్వరలోనే తల్లుల ఖాతాలో జమ
పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 82 శాతం పైగా ఉత్తీర్ణత
విద్యా, పాఠశాలల అభివృద్ధికి, బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహకంగా స్థానిక మంత్రి నిమ్మల సైకిళ్లు పంపిణీ
టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చేతులమీదగా విద్యా సామాగ పంపిణీ

**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -19 :** సంపూర్ణ అక్షరాస్యత, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన ప్రమాణాలత కూడిన విద్యను అందించేందుకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సేలం శ్రీనివాసరావు (వాసు) పేర్కొన్నారు. పోడూరు మండలం వద్దిపర్రు లొ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం అందించిన ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పథకం పేరుతో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే నగదును అందిస్తే ప్రజల అండదండలతో అధికారం చేపట్టిన ఎన్నికల హామీని నెరవేర్చే క్రమంలో గత ప్రభుత్వం అనాలోచిన పాలనకు అప్పుల భారంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేస్తున్న ఘనుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం మూడుసార్లు పథకాన్ని అందించి చేతులు దులుపుకుంది అని ఈ దేవ చేశారు కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యా ప్రమాణాలు పెంచుతూ అనేక మార్పులతో ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. సంపూర్ణ అక్షరాస్యతకు, విద్యాభివృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో ఉంచేందుకు మంత్రు లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పాలకొల్లు హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గం లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులతో పాటు బాలికల విద్య ప్రోత్సాహకంగా సైకిళ్లను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్ స్కూల్ హెచ్ఎం కె. సత్యనారాయణ, ఎస్ ఎం సి చైర్మన్ పీ




.జయలక్ష్మి, కడలి లోహిదాస్, జీఎస్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో చాపల చెరువును తలపిస్తున్న కూరపాటి వీధి.......



**చాగలమర్రి , జూన్ 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో గాంధీ సెంటర్ నుంచి కురపాటి వీధిలో రోడ్లు చాపల చెరువును తలిపిస్తుందని కాలని వాసులు ఆరోపిస్తూన్నారు. కాలని వాసులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కూరపాటి కాలని రోడ్లు ఇలానే ఉన్నాయని వాహనదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఇకనైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలనిలో రోడ్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అమ్మవారికి పంచామృత అభిషేకం



**దేవీపట్నం జూన్ 19(ప్రజా జ్యోతి):**దేవీపట్నం మండల పరిధిలో స్వయంభుగా వెలిసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా పేరిగాంచిన మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి కి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం నిర్వహించారు ప్రతినెల అమావాస్య మొదటి శుక్రవారం 108 బిందెలు గోదావరి నీళ్లతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమానికి గండి పోశమ్మ తల్లి ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాసరెడ్డి ఆలయ అధికారులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## చాగలమర్రిలో కుక్కల బెడద తీరేదెన్నడో.........



**చాగలమర్రి , జూన్ 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో రోజు రోజుకి వీది కుక్కల బెడద అమాంతంగా పెరిగింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. బడికి వెళ్ళే విద్యార్థుల సైతం కుక్కల బెడద వల్ల వెళ్లలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. గ్రామ ప్రజలు కుక్క కాటుకు తీవ్రంగా గాయపడుతున్నారు. సంబంధిత అధికారులకు కుక్క కాట్ల వల్ల తమ గోడును వినవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు. ఇకనైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు

**రాయచోటి జూన్ 19 ప్రజా జ్యోతి** కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతూ దోపిడికి పాల్పడుతున్నాయని, ఈ ఫీజుల దోపిడిని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, బస్సు ఫీజులు, పుస్తకాలు, యూనిఫార్మ్‌ల పేరుతో భారీ మొత్తాలను వసూలు చేస్తూ మధ్యతరగతి, పేద కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ప్రైవేట్




విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల ఫీజు వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ జీవోలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య హక్కు అందరికీ సమానంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## 'సర్ ' కు సహకరించని పార్టీల బూత్ ఏజెంట్లు

**తాళ్లపూడి, జూన్ 19, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమం జోరుగా సాగుతోంది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలతో బీఎల్ఓలు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తూ, వివరాలు సేకరిస్తున్నారు. అయితే అసలు సమస్య ఇక్కడే ఉంది, క్షేత్రస్థాయిలో ఓటర్లను గుర్తించడంలో ఆయా పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు మాత్రం ఈ కార్యక్రమానికి సహకరించడం లేదు. "మాకు సంబంధం లేదు" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు స్థానికంగా ఎవరెవరు ఉన్నారు, కొత్తగా ఎవరు వచ్చారు, ఎవరు మరణించారు అనే పూర్తి వివరాలు స్థానికంగా ఉన్న బూత్ ఏజెంట్లకు మాత్రమే తెలుసు వారి సహకారం లేకపోవడంతో బీఎల్ఓలు ఒంటరిగా ఇబ్బంది పడుతున్న తరుణం. ఉదయం నుండి రాత్రి వరకు ఉద్యోగస్తులు తిరుగుతున్నా కానీ స్థానిక బూత్ ఏజెంట్లు మాకు సహకరిస్తే 10 నిమిషాల్లో అయిపోయే పని 2 గంటలు పడుతోందట, నాయకులు ఒక్క ఫోన్ చేసినా చాలు, ప్రజలంతా సహకరిస్తారు కానీ ఎవరూ ముందుకు రావడం లేదని వారి ఆవేదన, "త్వరితగతిన (సర్) పూర్తి చేయండి" అంటూ అధికారులు, సిబ్బందిపైనే ఒత్తిడి తెస్తోంది. కానీ స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు మాత్రం బీఎల్ఓలకు కనీస సహకారం



అందించడం లేదనేది వాస్తవం. ఉద్యోగస్తులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నా, స్థానిక సహకారం లేకపోవడంతో గడువులోపు పూర్తి చేయడం కష్టంగా మారొచ్చు అనే సంకేతాలు వినబడుతున్నాయి. అర్హులైన కొంతమంది పేర్లు మిస్ అయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా బూత్ లెవెల్ ఏజెంట్లు, కూటమి నాయకులు, స్పందించి, బీఎల్ఓలతో కలిసి పనిచేస్తేనే (సర్) కార్యక్రమం 100% విజయవంతం అవుతుంది. లేకపోతే కష్టపడేది ఉద్యోగులు, నష్టపోయేది ప్రజలు. సిబ్బంది చిత్తశుద్ధి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం (సర్) కి ఆటంకం. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమానికి పార్టీ ల బూత్ లెవెల్ ఏజెంట్లు అనుకున్న రీతిలో సహకరించకపోవడంతో (సర్) నీరు గారే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న. ఉదయ్ కుమార్

**బేతంచెర్ల:జూన్19(ప్రజా జ్యోతి)** బేతంచర్ల లో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్న. ఉదయ్ కుమార్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు అనంతరం మండల విద్యాధికారి సోమశేఖర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతంచెర్ల పట్టణంలో అనేక ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎల్ కేజీ నుంచి పదవ తరగతి వరకు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫాంలో పేరుతో అదనపు రుసుములు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే స్కూల్ డే,వార్షికోత్స వాలు, ప్రత్యేక కార్యక్రమాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం (ఆర్ టి ఈ ) ను పట్టణంలో అనేక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు




పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న విద్యాసంస్థలను గుర్తించి సీజ్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఎల్లకృష్ణ, మధు, శివ, ఖాదీర్, మధుశేఖర్, హమీద్, విష్ణు, సాయితేజ, శివకృష్ణ. తదితరులు పాల్గొన్నారు

## కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ జూన్ 19**కమలాపురం శాసనసభ సభ్యులు పుత కృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ సీనియర్ నాయకులు, 16వ డివిజన్ ఇన్‌చార్జి ఎటూరు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గజమాల, శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏటూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజాసేవలో నిరంతరం ముందుండాలని అన్నారు. అలాగే కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేసి, నియోజకవర్గాన్ని ఉన్నత స్థానంలో నిలిపే నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకై చర్యలు

### పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్



**హోళగుంద,జూన్ 19, ప్రజా జ్యోతి న్యూస్ -** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ మేరకు పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ గ్రామంలో తాగునీటి సరఫరా చేసే ఫిల్టర్ బెడ్ ను పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాల్లోని ఫిల్టర్ బెడ్ల వద్ద పరిశుభ్రతను పాటించాలని, ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫిల్టర్ బెడ్లను పూర్తిగా పరిశుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వారానికి రెండు సార్లు తప్పనిసరిగా క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి కట్టుబడి ఉన్నామని, ఇందులో ప్రజలు కూడా భాగస్వాములై అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా తాగునీటి సరఫరాలో సమస్య ఉంటే వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## శుక్రవారం సందర్భంగా కులదేవతకు విశేష పూజలు..........

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వెండి గిన్నె బహుకరణ.........




**చాగలమర్రి , జూన్ 19( ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు. ఉభయదారులుగా జూటూరు రామసుబ్రమణ్యం ధర్మపత్ని సువర్ణమ్మ జూటూరు ఉదయ్ కుమార్ ధర్మపత్ని వెంకటలక్ష్మి సుజాత గీర్వాణి , శ్రీహాన్, జూటూరు రంజిత్ కుమార్ కుటుంబసభ్యులు పాల్గొనారు. జూటూరు ఉదయ్ కుమార్ దంపతులు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి వెండి గిన్నె బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వరప్రసాద్ కమిటీ సభ్యులు ,భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం సందర్భంగా పోలీసుల పటిష్ట బందోబస్తు సర్వం సిద్ధం............

చాగలమర్రిలో మొహర్రం వేడుకల సందర్భంగా పీర్ల చావిడి వద్ద పోలీస్ భద్రత ఏర్పాట్లకు పర్యవేక్షిస్తున్న ఆళ్ళగడ్డ రూరల్ సిఐ బివి రమణ




**చాగలమర్రి , జూన్ 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో మొహరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలను, శాంతిభద్రతల బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. పీర్ల ఊరేగింపులు జరిగే ప్రధాన మార్గాల్లో స్థానిక పోలీసులతో పాటు అదనపు బలగాలను రంగంలోకి దించుతామన్నారు. లాల్ స్వామి దర్శనంలో పాల్గొన్న ఆళ్ళగడ్డ రూరల్ సిఐ బివి రమణ , ఎస్సై రాజారెడ్డి. లాల్ స్వామి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో రూరల్ సిఐ బివి రమణ గారికి శాలువ కప్పి పూల మాల వేసి సత్కరించారు.

**రూట్ మ్యాపింగ్ ట్రాఫిక్ మళ్లింపులు:**
ఊరేగింపులు సాఫీగా సాగేందుకు ప్రత్యేక రూట్లను సిద్ధం చేసి, భారీ వాహనాలను, సాధారణ ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తామని రూరల్ సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజారెడ్డి , పోలీస్ సిబ్బంది లాల్ స్వామి కమిటీ అధ్యక్షుడు ముల్లా షబ్బీర్ అహమ్మద్ వైస్ ప్రెసిడెంట్ ముల్లా ఇబ్రహీం లాలూస్వామి కమిటీ ప్రధాన కార్యదర్శి ముల్లా రఫీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ‘అమరన్’ దర్శకుడితో ధనుష్ కొత్త మూవీ..

తమిళ స్టార్ నటుడు ధనుష్ 55వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఊ55గా తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి ‘హవీ’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ, మేకర్స్ ‘హవీ ఖీఱతీర్ శౌతీఱనెవ’ పేరుతో అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దట్టమైన అడవులు, కొండల నడుమ సాగే ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా ఈ గ్లింప్స్ కట్ చేశారు. అమాయక గిరిజనులను సాయుధ బలగాలు చుట్టుముట్టగా, భయంతో ఉన్న వారంతా ఒక్కసారిగా “అణ్ణా మలైయార్‌కు!” అని నినదించే సీన్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ఆ వెంటనే వర్షం, పొగమంచు మధ్య చేతిలో తుపాకితో ధనుష్ వయలెంట్ అవతారంలో ఎంట్రీ ఇస్తాడు. తుపాకులు పట్టుకున్న బలగాలతో ఒంటిచేత్తో తలపడే యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. ఈ చిత్రాన్ని మేకర్స్ మల్టీ-పార్ట్ సిరీస్‌గా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగాన్ని తీసుకొస్తున్నారు. ‘అమరన్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ‘హవీ’పై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి, యంగ్ సెన్సేషన్ శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఫస్ట్ స్ట్రైక్‌లో కేవలం ధనుష్ యాక్షన్ పోర్షన్ మాత్రమే చూపించి, మమ్ముట్టి, సాయి పల్లవి లుక్స్‌ను సస్పెన్స్‌గా ఉంచారు. సాయి పల్లవి ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని టాక్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. వండర్‌బార్ ఫిలింస్, ఆర్‌టేక్ స్టూడియోస్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. గ్లింప్స్‌తో పాటే రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు. ‘హవీ’ చిత్రం 2026 అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.




# కాజల్ అగర్వాల్ బర్త్‌డేకు బాలయ్య గిఫ్ట్..

**NBK111లో హీరోయిన్‌గా ఎంట్రీ, ఫస్ట్ లుక్ విడుదల**

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం NBK111 నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. నేడు హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఈరోజు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్‌ను ఇలా డీ-గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది. ‘భగవంత్ కేసరి’ తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. ‘భగవంత్ కేసరి’లో కాజల్ పాత్రకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే NBK111లో మాత్రం ఆమె పూర్తి స్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్, ఎమోషన్‌ల మేళవింపుగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.

# ఫోక్ సింగర్ నాగదుర్గకు బంపర్ ఆఫర్..

**ఆ టాప్ బ్యానర్‌లో హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్!**

‘కాపోళ్ల ఇంటికాడా’, ‘పేరుగల్ల పెద్దిరెడ్డి’, ‘దారి పొంటొత్తుండు’ వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కి చెందిన ‘సుకుమార్ రైటింగ్స్’ (రాబనెబమ్ఖితీ ఔతీఱఅఅస్త్రం) మరియు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కి చెందిన ‘బన్నీ వాస్ ప్రొడక్షన్స్’ సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది. ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే ‘కలివి వనం’ అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది. ఈ కాంబినేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, టైటిల్ మరియు పూర్తి నటీనటుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు సమాచారం





# భారీతనంతో ఆకట్టుకునేలా ‘నాగబంధం’ ట్రైలర్

రూ.100 కోట్ల బడ్జెట్ అనగానే సాధారణంగా పేరున్న హీరోలనే పెడుతుంటారు. కానీ ఒక సినిమాలో నటించిన అనుభవమున్న విరాట్ కర్ణ అనే కుర్రాడిని పెట్టి తీసిన చిత్రం ‘నాగబంధం’. అనంత పద్మనాభ స్వామి బ్యాక్ డ్రాప్ స్టోరీతో దీన్ని తీశారు. వచ్చే నెల 3న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. భారీతనంతో ఇది ఆకట్టుకుంది. ట్రైలర్ బట్టి చూస్తే అనంత పద్మనాభ స్వామి దేవాలయంలోని స్వర్ణపుష్పం దక్కించుకునేందుకు కొందరు విలన్స్ ప్రయత్నిస్తుంటారు. ఈ ప్రయాణంలో హీరో వాళ్లకు సాయపడాల్సి వస్తుంది. తర్వాత ఏమైంది? హిమాలయాల్లో ఉండే నాగసాధువులు ఎందుకు వచ్చారు? లాంటి అంశాలే స్టోరీలా అనిపిస్తుంది. ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపించింది. యాక్షన్, రక్తపాతం కూడా గట్టిగానే చూపించారు. నభా నటేశ్ హీరోయిన్ కాగా అభిషేక్ నామా దర్శకుడు. ఇందులో నటించిన చాలామంది కొత్తవాళ్లే. వీళ్లపై రూ.100 కోట్ల బడ్జెట్ పెట్టేశారు. మరి తెలుగు ప్రేక్షకుల్ని ఇది ఏ మేరకు మెప్పిస్తుందనేది చూడాలి?

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,